

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 245 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 01, ఆగస్టు 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# వైద్య సీట్లలో వలసవాదులు?



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**పేద వైద్య విద్యార్థుల ర్యాంకులు ముఖ్యమే సీట్లు ముఖ్యమే**

**న్యాయస్థానాల పేర్లు చెప్పి పేద వైద్య విద్యార్థులకు అన్యాయం చేయకండి**

**స్థానికతను నిర్ధారించాల్సింది ప్రభుత్వాలే**

**న్యాయ నిపుణులు ఆచార్య బాలకృష్ణారెడ్డి పేద వైద్య విద్యార్థులకు సహాయపడాలి**

**ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే పేద విద్యార్థులకు పెను ప్రమాదాల సంభవిస్తాయి**


**నిర్లక్ష్యపు ధోరణితో నిండు ప్రాణాలను బలిగొనకండి**

**డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

పేద వైద్య విద్యార్థుల కలలు నెరవేరాలంటే ప్రభుత్వం ఉన్నపాటుగా స్పందించి తగిన న్యాయం చేయాలని డాక్టర్ బరిగెల శివ పేద వైద్య విద్యార్థుల తరపున ప్రభుత్వాన్ని కోరారు.డాక్టర్ కావాలనే కోరిక చిన్నప్పటినుండి ఆశయంగా పెట్టుకొని వైద్య సీటు సాధించడం కోసం షార్ట్ టర్మ్ లాంగ్ టర్మ్ తర్ఫీదులు తీసుకొని వేల సంఖ్యలో పేద కుటుంబాలు అప్పులు చేసుకొని తమ తమ పిల్లలను చదివించుకున్నారన్నారు.వైద్య సీటు పొందుకొని డాక్టర్లు అవుతారేమోనని లెక్కకు మించిన కండ్లతో ఎదురుచూస్తూ కలలుగంటున్న పేద వైద్య విద్యార్థుల తల్లిదండ్రులకు పెను తుఫాను లాంటి నిరాశ ముందుకు రాబోతుందని తెలియడంతో గుండె నిండా బాధ మనసు నిండా వేదనతో సమస్యకు పరిష్కార మార్గం లభించదేమోనని కుమిలిపోతున్నారన్నారు.వైద్య సీట్ల కోసం అన్ని ప్రయత్నాల పలుకుబడి ఉపయోగిస్తున్న ఉన్నతుల పిల్లల కోసం అన్ని వర్గాలు బలంగా సహకరిస్తుండగా సీట్ల కోసం తగిన ర్యాంకు సంపాదించుకున్న పేద వైద్య విద్యార్థులు నిరాశ నీలిరంగుల్లో మునిగితేలుతున్నారన్నారు.స్థానికతను నిర్ధారించాల్సింది ప్రభుత్వాలేనంటూ గుర్తుకు చేశారు.విద్యా వైద్య ఉద్యోగం నీరు సంబంధించిన అంశాల పట్ల తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లలో ఉన్నటువంటి ఉమ్మడి ఒప్పందాలు ముగిసిపోయినప్పటికిని నీరు సమస్య అలాగానే మిగిలిపోతూ

- మిగతా 2లో..







## ముగిసిన అమెరికా కాన్సూల్ జనరల్ పదవీకాలం

జెన్నిఫర్ లార్సన్‌కు శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు

2



## సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం..

న్యాయమూర్తికి కృతజ్ఞతలు

మాజీ మంత్రి కేటీఆర్

5

## సమాజ నిర్మాణంలో..
## సాటిలేని అధికారులు

రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ఐపీఎస్ సమీక్ష సమావేశాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి

ఘనతనీడల మధ్య ఓ చారిత్రక క్షణం

పోలీసు ఉన్నతాధికారుల భావజాలంతో పోలీసు వ్యవస్థ పటిష్ట పరచబడుతుంది

రాష్ట్ర రక్షణకు ఘన కీర్త నీయులు

చరిత్రలో మర్చిపోలేని క్షణం చిరస్మరణీయంగా మిగిలిపోతుంది

రాష్ట్ర రక్షణలో రాజీలేని పోలీస్ ఉన్నతాధికారులు

జై భీమ్ సంస్థను ప్రేమతో అభినందించిన పోలీస్ బాసులు

2





## నందిగామలో దారుణమైన ఘటన

8వ తరగతి విద్యార్థినితో 40 ఏళ్ల వ్యక్తికి పెళ్లి

డబ్బుందని 40 ఏళ్ల వ్యక్తితో సంబంధం కుదిర్చిన మధ్యవర్తి

మే 28న బలవంతంపు వివాహం

చదువుకోవాలని ఉందని పాఠశాల హెడ్మాస్టర్‌ను బాలిక ఆశ్రయించడంతో విషయం వెలుగులోకి

బాలిక ఫిర్యాదుతో బాలిక తల్లి, వరుడు, మధ్యవర్తి, వివాహం జరిపిన పూజారిపై కేసు నమోదు

రెండు నెలల కింద ఘటన



వివరాలు 5లో

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# వైద్య 'సీట్లలో' వలసవాదులు ?

మొదటి పేజీ తరువాయి

ఉద్యోగ సమస్య అటు ఇటు కాకుండా కొనసాగుతుండగా విద్య మాత్రం పరస్పర సహకారంతో కొనసాగుతుందని వైద్యం విషయానికొస్తే ప్రస్తుతం జరగబోతున్న వైద్య సీట్ల పంపకాలలో వలసవాదుల ఆధిపత్యం పెరిగిపోతుందన్నారు.భారతదేశంలోని ఇతర రాష్ట్రాలలో వైద్య సీట్ల పంపకాలను పోల్చి చూసినట్లయితే తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న అవకాశవాద దోపిడీ మరే రాష్ట్రంలో జరగడం లేదన్నారు.పక్క రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్ వైద్య సీట్ల పంపకాలలో 15శాతం జాతీయ సీట్ల కేటాయింపు మినహాయిస్తే తెలంగాణ రాష్ట్రంలో ఒక్క విద్యార్థికి సీటు దక్కే అవకాశం లేదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో చూసినట్లయితే గత సంవత్సరం సుమారు 135 ప్రస్తుతం సుమారు 500 కు పైగా వైద్య సీట్లను ఆంధ్రప్రదేశ్ స్థానికులు సంపాదించుకునే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయన్నారు.ఏ రాష్ట్రంలో లేని కోర్టు కేసుల పరంపర తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుండడం వైద్య విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుండడమే కాకుండా ర్యాంకులు వచ్చినప్పటికిని సీట్లు కోల్పోయే ప్రమాదం ఉన్న పేద వైద్య విద్యార్థులు మానసిక వేదన గురై ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితిలు ఎదురయ్యే ఆస్కారం ఉందన్నారు.ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి పక్కనపెట్టి తక్షణమే స్థానికత నిర్ధారణపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 66 మెడికల్ కళాశాలలు ఉంటుండగా రెండు మైనార్టీ మెడికల్ కళాశాలలో 36 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు 28 ప్రైవేట్ మెడికల్ కళాశాలలలో సుమారుగా 8500 మెడికల్ సీట్లు ఉంటున్నట్లు తెలిపారు."ఏ" కేటగిరికి సంబంధించిన సీట్ల కేటాయింపులో ప్రభుత్వ ఫ్రీ సీట్లు పొందుకొనుటకు అవకాశం ఉంటుండగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఇంతటి ఉత్కంఠతతో కూడుకున్న సీట్ల కేటాయింపు ఎప్పుడు జరగలేదన్నారు."బి"కేటగిరిలో 13 లక్షల రూపాయలు" సి"కేటగిరిలో 25 లక్షల రూపాయలు పెట్టుకొని సీట్లు కొనుక్కొని చదువుకునే స్తోమత లేకుండా ఉంటున్న పేద వైద్య విద్యార్థులు 2025/2026 సంవత్సరానికి గాను మంచి ర్యాంకులు సాధించి ప్రభుత్వ వైద్య సీట్లు పొందుకొనుటకు స్థానికతతో పాటు మెరిట్ లలో ముందు వరుసలో ఉంటుండగా ఊహించని హఠాత్పరిణామంలో భాగంగా వలసవాదులు ఒక్కసారిగా దూసుకు వచ్చి ప్రభుత్వ ర్యాంకులు సాధించిన పేద వైద్య విద్యార్థుల స్థానాల్లో స్థానికతంటూ చొరబడుతూ తెలంగాణ వైద్య విద్యను అబాసుపాలు చేస్తున్నారన్నారు.న్యాయస్థానాలు నిర్ధారిస్తుండడం ప్రభుత్వాలు సీట్లు కేటాయిస్తుండడం వినడానికే విడ్డూరంగా ఉందన్నారు.తెలంగాణ సాధించుకున్నదే విద్యా హక్కులను కాపాడుకోవడానికి అంటూ వైద్య విద్యార్థుల జీవితాలు అంధకారంలోనికి నెట్టివేయబడుతుండగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి న్యాయ నిపుణతలో అత్యంత పరిజ్ఞానవంతమైన శక్తి కలిగిన పండితునిగా ఉంటుండగా పేద వైద్య విద్యార్థుల తరఫున ప్రభుత్వానికి సరియైన సూచనలు ఇస్తుండడంతో పాటు తక్షణమే స్థానికత నిర్ధారణ పట్ల ప్రభుత్వాన్ని ఒప్పించి మెప్పించి ప్రభుత్వ జీవో నెంబర్ 33కు అనుగుణంగా చివరి నాలుగు సంవత్సరాల విద్యను తెలంగాణలో చదువుకున్న విద్యార్థులకు మాత్రమే వైద్య సీట్లు కేటాయించే విధంగా చొరవ చూపాలని కోరారు.పేద విద్యార్థుల పట్ల చిన్నచూపు చూసినట్లయితే తెలంగాణ విద్య విలువలు దిగజారిపోయే ఆస్కారం ఉందన్నారు.కోర్టులను ఆశ్రయించడం అంటేనే ప్రభుత్వ విద్యా ఆంక్షలు విద్యా నియమాలను ధిక్కరించడంలా భావించాల్సి ఉంటుందన్నారు.అవసరమనుకుంటే కోర్టుకెళ్లిన విద్యార్థులకు ప్రతి వైద్య కళాశాలలో సీట్లు పెంచుకొని ప్రత్యేకంగా కేటాయించుకోవచ్చునేమోగాని ప్రధాన ర్యాంకుల్లో ఉండి ప్రభుత్వ సీట్లను పొందుకుంటున్న విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లో డిస్టర్బ్ చేయకూడదని సూచించారు.ఇతర రాష్ట్రాలలో కొనసాగుతున్న స్థానికత తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు కొరబడిందని సూటిగా ప్రశ్నించారు ఇతర రాష్ట్రాల వలె తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు కొనసాగడం లేదని సూటిగా నిలదీశారు.ప్రభుత్వం, ఉన్నత విద్య ఉన్నపాటుగా కఠినమైన నిర్ణయాలను తీసుకోలేకపోతే ఇక్కడ బలయ్యేది మాత్రం పేద వైద్య విద్యార్థులే నంటూ గుర్తెరుగాలన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వైద్య కళాశాలలో మేనేజ్మెంట్ సీట్ల గిరాకీ ఆకాశానికి పాకుతుందన్నారు.పేద వైద్య విద్యార్థుల లక్ష్యాలను సార్థకం చేసుకోవడం కోసం ప్రభుత్వం దగ్గరుండి ఆదుకోవాలనన్నారు.సుమారుగా 75 వేల మంది తెలంగాణ రాష్ట్రంలో నీట్ పరీక్షకు హాజరై ఫలితాలు వెలువడ్డాక ఎంబీబీఎస్ సీట్ పొందుకొనుటకు ఎంతో ఆతృతంగా ఎదురుచూస్తున్నారన్నారు.గతంలో ప్రభుత్వాలు వైద్య విద్యార్థుల కోసం ప్రత్యేక రాయితీలను కేటాయించే వారన్నారు.వైద్య పేద విద్యార్థులకు లోన్ల రూపంలో డబ్బులను సహాయపడే వాళ్ళున్నారు.నేడు పేద వైద్య విద్యార్థుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని తెలుపుతూ కుటుంబ పోషణకి ఇబ్బంది పడుతున్న కుటుంబాలు వైద్య సీట్లను ఏ విధంగా కొనుక్కోగలరో ప్రభుత్వమే పరీక్షించుకోవాలన్నారు.పేద వైద్య విద్యార్థులకు సీట్లు రాకుండా అడ్డుపడడంలో అన్ని వర్గాలు ఏకమవుతున్నాయని ప్రభుత్వ వ్యవస్థల్లో విధులు నిర్వహిస్తున్న ఉన్నత అధికారులు సైతం ఆశ్చర్యపడుతున్నారన్నారు.2జూన్ 2024 తర్వాత తెలంగాణలో వైద్య సీట్లు పొందుకొనుటకు ఆంధ్రప్రదేశ్లో ఇతర రాష్ట్రాలలో చదువుకున్న విద్యార్థులు స్థానికత కింద అర్హతతో కూడిన అప్లికేషన్స్ పెట్టుకుంటున్న ప్రతి ఒక్క విద్యార్థిని తక్షణమే పసిగట్టి వాళ్లను స్థానికేతరుల కింద జమ కడుతూ తెలంగాణ పేద వైద్య విద్యార్థులకు ఉన్నత స్థాయిలో సహాయపడాలని కోరినారు.ప్రభుత్వ అధికారులు,ఆరోగ్యశాఖ మంత్రి, వైద్య సలహాల కమిటీలు పేద వైద్య విద్యార్థుల సహనాన్ని పరీక్షించొద్దని సూటిగా చెప్పారు.వైద్య సీట్లలో అవకాశవాదం పెరిగిపోయి ఇతర రాష్ట్రాల విద్యార్థులతో పరుగులు చేతులు కలుపుకుంటూ విద్యా వ్యాపారానికి తినలేపుతున్న తెలంగాణ వాదులను తక్షణం గుర్తించి వాటన్నిటిని పూర్తిగా ఖండించి త్వరలో జరగబోతున్న కౌన్సిలింగ్ పట్ల స్థానికత నిర్ధారణను ప్రస్ఫుటంగా వెల్లడించి పేద వైద్య విద్యార్థులకు సీట్ల లభించే విధంగా దోహదపడాలని అన్నారు లేనిపక్షంలో వలసవాదులు తెలంగాణలో చేరిపోయి డిగ్రీ వైద్య సీటుతోనే సరిపెట్టుకోకుండా పీజీ సీట్లను కూడా ఇక్కడే పొందుకొని ఉద్యోగ నియామకాల్లో కూడా అర్హత కావాలని తెలంగాణ పేద వైద్య విద్యార్థుల జీవితాలను అజ్ఞాతంలోనికి అంధకారంలోనికి నీలిమబ్బులోనికి నెట్టి వేయగలరు సుమా అంటూ తక్షణమే జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని అటు ప్రభుత్వానికి అట నాయకులకు ఇటు అధికారులకు అటు కళాశాల యజమానులకు ప్రత్యేకంగా గుర్తుకు చేశారు.

# సమాజ నిర్మాణంలో సాటిలేని అధికారులు

**రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ఐపీఎస్ సమీక్ష సమావేశాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి**
**ఘనతనీడల మధ్య ఓ చారిత్రక క్షణం**
**పోలీసు ఉన్నతాధికారుల భావజాలంతో పోలీసు వ్యవస్థ పటిష్ట పరచబడుతుంది**
**రాష్ట్ర రక్షణకు ఘన కీర్త నీయులు**
**చరిత్రలో మర్చిపోలేని క్షణం చిరస్మరణీయంగా మిగిలిపోతుంది**
**రాష్ట్ర రక్షణలో రాజీలేని పోలీస్ ఉన్నతాధికారులు**
**జై భీమ్ సంస్థను ప్రేమతో అభినందించిన పోలీస్ బాసులు**





**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

సమాజం మారాలి... మార్పు నాయకత్వం నుండి రావాలి. ఆ మార్గంలో మా అడుగులను ప్రేరణతో నింపిన అద్భుతమైన కలయిక ఇది అంటూ జై భీమ్ సంస్థ యజమాని డాక్టర్ బరిగెల శివ అభివర్ణించారు.తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగి పోలీసు ఉన్నతాధికారులను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. డాక్టర్ జితేందర్ సీనియర్ ఐపీఎస్ రాష్ట్ర డిజిపి. మహేష్ భగవత్ ఐపీఎస్ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) తెలంగాణ రాష్ట్ర అనిల్ కుమార్,అడిషనల్ డీజీపీ ఐపీఎస్,చంద్రశేఖర్ రెడ్డి, మల్టిజోన్ ఐజి ఐపీఎస్ ఈ నాలుగు శక్తివంతమైన వ్యక్తిత్వాలను మర్యాదపూర్వకంగా కలవడం%ెూ% మాతో మాట్లాడిన ప్రతీ మాట%ెూ% మార్పుకు మార్గసూచిగా మారింది.మొక్కను అందజేయడం కేవలం ఒక పరంపర కాదు %-% అది జీవితం పట్ల గౌరవం, పర్యావరణ పట్ల ప్రేమ,భవిష్యత్ తరం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలనే దృక్పథాన్ని బలంగా నాటింది. ఈ సమావేశం... మా ఉద్యమానికి ఒక నూతన ఉత్సాహం ఇచ్చింది. ప్రజాస్వామ్యంలో బలహీన వర్గాల హక్కులు ఎలా పరిరక్షించాలో విశదీకరించింది. పోలీస్ వ్యవస్థలోని హృదయాలను మనకి చేరువ చేసింది మన దేశానికి మార్పు కావాలి అంటే,నాయకుల మనస్సులో మార్పు రావాలి. ఈ నాలుగ్గురు అధికారుల ఆలోచనలతో మాట్లాడినప్పుడే అర్థమయ్యింది %-% సామాజిక చైతన్యం ఒక్క మన పోరాటం ద్వారా కాకుండా, మన ఆలోచనలకు కలిసే ప్రాధాన్యం కలిగిన గళాలతో కూడిన ప్రయాణమే సాధించి పెడుతుందనే భావనను పోలీస్ ఉన్నతాధికారులతో మమేకమై లోతైన విషయాల అధ్యయనాల పట్ల అధికారులు తెలిపిన సూచన అభిప్రాయాలు అదించి పెట్టగలవని బలమైన నమ్మకం ఏర్పడింది.సాధించింది తక్కువ సాధించాల్సింది ఎంతో ఉంది.సమాజ వెనుకబాటుతనాన్ని గుర్తించి కాపాడుతూ సమాజాన్ని చైతన్య పరచడంలో పోలీస్ ఉన్నతాధికారులు సూత్రాభిప్రాయంగా ప్రణాళికలను ఎంచుకొని అమలపరుస్తుండడం శోచనీయం.ఈ మర్యాదపూర్వ కలయికతో మనసును తాకే విషయాల పట్ల అవగాహన కల్పించబడ్డందుకు ఆనందభరితంగా సమాజాన్ని చైతన్యపరచగలమని ధైర్యం ఏర్పడింది. చేదు అనుభవాలు తగులుతున్న ప్రతిసారి కృంగిపోయే మనస్తత్వంతో వెనుకబాటుతనాన్ని ప్రదర్శించాల్సి వస్తుంది ప్రతికూల సమయంలో కూడా పోలీస్ ఉన్నత అధికారులు సూచించిన సూచనలు క్లిష్ట సమయాలను కష్టంగా ఎదుర్కోవాల్సి వచ్చినా ధైర్యంగా నిలబడగలమనే మనోనిబ్బరతను కల్పించాయి.మంచి సమాజాన్ని నిర్మించుకోవడం కోసం మేధావులంతా ఏకమవాలని ఈ కలయిక ద్వారా బలమైన సంకల్పం ఏర్పడింది.ఈ మర్యాదపూర్వ కలయికలో జై భీమ్ సంస్థ యజమాని డాక్టర్ బరిగెల శివతో పాటు ఆస్ట్రేలియా క్రియాశీలక పాత్ర పోషిస్తున్న సైని రాజు,వడ్లకొండ రాజ్ కుమార్, ఆలే, నరేంద్ర, సైని కిరణ్ కూమర్ మిత్ర బృందం పాల్గొన్నారు.

# ముగిసిన అమెరికా కాన్సూల్ జనరల్ పదవీకాలం

**జెన్నిఫర్ లార్సన్‌కు శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు**

**హైదరాబాద్,జూలై31(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్‌గా తన పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న జెన్నిఫర్ లార్సన్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే చేనేత చీరను ఆమెకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ – అమెరికా మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. విద్య, సాంస్కృతిక మార్పిడి, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. ఆమె అందించిన



సహకారం,దార్శనికతకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లోనూ తెలంగాణ – అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా సహకారం అందించాలని కోరారు.




ఆమె తదుపరి ప్రయాణంలోనూ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# సమగ్రమైన తెలంగాణ క్రీడా విధానం

**సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు రూపకల్పన**
**క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**

**వనపర్తి,జూలై31(జై భీమ్ న్యూస్):**

సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు సమగ్రమైన తెలంగాణ క్రీడా విధానం 2025 ను రూపొందించామని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం వనపర్తి నియోజకవర్గం ఆత్మకూరు కేంద్రంలో స్పోర్ట్స్ కాంక్లేవ్ పోస్టర్ ను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ- చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్ద కాలం నుండి విస్మరించబడ్డ క్రీడా రంగం సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో వేగవంతంగా పనిచేస్తూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కృషి జరుగు తోందని అన్నారు. తాను క్రీడల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొత్తం మొట్టమొదటి క్యాబినెట్ సమావేశంలోనే క్రీడారంగం ఆమోదింపబడటం ఒక క్రీడాకారుడిగా తనకి ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు.దీర్ఘకాలిక క్రీడల అభివృద్ధి కొరకు ఉద్దేశించబడ్డాయి ఈ నూతన క్రీడా విధానాన్ని పటిష్టంగా పకడ్బందీగా అమలు చేయడానికి దేశవ్యాప్తంగా ఉన్న వివిధ క్రీడారంగా నిష్ణాతులు వివిధ క్రీడా సమాఖ్యల ప్రతినిధుల తో కలిసి విస్తృత స్థాయిలో ఈ స్పోర్ట్స్ కాంక్లేవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడా విధానం2025 తెలంగాణ క్రీడా రంగానికి ఒక నూతన వరవడిని సాధించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడా రంగానికి క్రీడాకారులకు మంచి భవిష్యత్తును అంద జేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి, మట్టిలో మాణిక్యాల ను గుర్తించి వారిని ప్రపంచ ఛాంపియన్లుగా ఇది ఈ క్రీడా విధానం ఎంతో దోహదం చేస్తుందని ఆయన అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, నూతన క్రీడా విధానంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ- బాధ్యతలు మరింత విస్తరించ బోతున్నాయని వివిధ శాఖల సమన్వయంతో విస్తృతంగా క్రీడా కార్యక్రమాలను నిర్వహించడానికి, క్రీడాకారుల ను ప్రోత్సహించడానికి బహుముఖంగా తెలంగాణ స్పోర్ట్స్ తాటి సేవలు అందజేయడానికి ఈ విధానం ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారి కృషి వల్ల తెలంగాణ క్రీడారంగ ముఖచిత్రమే మారిపోతుందని ఆయన వివరించారు. ఒక ఏడాదికాలంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తరఫున ఎన్నో జాతీయ అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలు నిర్వహించామని, రానున్న రోజుల్లో ఈ కృషిని మరింత రెట్టింపు ఉత్సాహంతో కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ- చైర్మన్ రహమతుల్లా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# రైల్వేలపై సమాచారహక్కు చట్టం కింద ఆరా

**విభజన చట్టం ప్రకారం కాజీపేట రైల్వే కోచ్**
**ఎపికి విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు**

**హైదరాబాద్,జూలై31(జై భీమ్ న్యూస్) :**

సమాచార హక్కు కింద అడిగిన ప్రశ్నకు రైల్వే మంత్రిత్వ శాఖ నుంచి సమాధానం వచ్చింది. ఏపీ తెలంగాణ రెండు రాష్ట్రాలుగా విడిపోయి దాదాపు దశాబ్ధకాలం దాటేసింది. ఈ క్రమంలో రెండు రాష్ట్రాలకు ఏం దక్కింది అనే ప్రశ్నకు రైల్వేల నుంచి వివరణ వచ్చింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం అమలులో భాగంగా.. రైల్వే మంత్రిత్వ శాఖ విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటు- చేస్తోందని వెల్లడించింది. ఇదే క్రమంలో తెలంగాణలోని కాజీపేటలో రైల్వే కేచ్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు- బదులిచ్చింది. దీనికి తోడు ఏపీ రాజధాని అమరావతిని ఇతర ప్రాంతాలతో కలిపేందుకు రైల్వే స్టేషన్లను నిర్మించనున్నట్లు- ప్రకటించింది. ఈ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు స్టార్ట్ అయినట్లు- రైల్వే శాఖ వెల్లడించింది. రైల్వే బోర్డు జాయింట్ డైరెక్టర్ సునీల్ ప్రభాత్ వివరాలను అందిస్తూ.. చట్టంలోని మౌలిక సదుపాయాలకు సంబంధించిన షెడ్యూల్ 13లోని 8, 10 ,11 అంశాలు మంత్రిత్వ శాఖకు సంబంధించినవని.. ఈ ప్రాజెక్టుల అమలు ప్రస్తుతం వివిధ దశల్లో ఉందని స్పష్టం చేశారు. షెడ్యూల్ లోని 8వ అంశం కింద కొత్తగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాని మోదీ జనవరి 8న శంకుస్థాపన చేశారు. భవనాల నిర్మాణానికి టెండర్లు కూడా పిలవబడ్డాయి. షెడ్యూల్ లోని 10వ అంశం కింద వివిధ రకాల ఆధునిక రైల్వే స్టాక్‌లను తయారు చేసి నిర్వహించగల సామర్థ్యం గల రైలు తయారీ యూనిట్‌ను తెలంగాణలోని కాజీపేటలో అభివృద్ధి చేయాలని భారతీయ రైల్వే ఎ÷-లాన్ చేసింది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ అనుమతి మంజూరై రైల్ వికాస్ నిగమన్ లిమి-టె-డ్ కి అప్పగించబడింది. ఇక షెడ్యూల్ లోని 11వ అంశం కింద ఏపీ కొత్త రాజధాని అమరావతికి ప్రత్యక్ష రైలు కనెక్టివిటీ-ని అందించాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా ఎర్రుపాలెం-నంబూరు వయా అమరావతి అనే 56.53 కిలోమీటర్ల కొత్త లైన్ మంజూరు చేయబడింది.

# తిరుమలలో రీల్స్ చేస్తే కఠిన చర్యలు

**హెచ్చరించిన టిటిడి అధికారులు**

**తిరుమల,జూలై31(జై భీమ్ న్యూస్):**

రీల్స్ పిచ్చిలో కొందరు తిరుమల పవిత్రతకు భంగం కలిగిస్తున్నారు. అలాగే స్వామికి అపచారం చేస్తున్నారు. దీనిపై టిటిడి తీవ్రంగా స్పందించింది. ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. తిరుమల శ్రీవారి ఆలయం ముందు, మాడ వీధుల్లో కొంతమంది వెకిలి చేష్టలు, డ్యాన్స్‌లతో సోషల్ మీడియా రీల్స్ చేస్తుండటంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి వీడియోలు చిత్రీకరించేవారిని తితిదే విజిలెన్స్ సిబ్బంది గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించింది. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఈ తరహా చర్యలు ఆధ్యాత్మిక వాతావరణానికి విఘాతం కలిగిస్తున్నాయని తితిదే పేర్కొంది. పవిత్రమైన క్షేత్రంలో ఇలాంటి అభ్యంతరకర, అసభ్యకర చర్యలు అనుచితమని.. ఇక్కడ కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కావాలని సూచించింది. తిరుమల క్షేత్రం భక్తి, ఆరాధనలకు నిలయమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పేర్కొంది. శ్రీవారి దర్శనార్థం వచ్చే లక్షలాది మంది భక్తుల మనోభావాల పట్ల గౌరవం చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత అని.. క్షేత్ర పవిత్రతకు భంగం కలిగేలా వ్యవహరించే వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని తితిదే తెలిపింది.



# సంపాదకీయం

## ప్రధాన సమస్యలపైనా చర్చలు ఏవీ ?

పార్లమెంటులో ఎంపిలకు ప్రజల సమస్యలు పట్టడంలేదు. ఆపరేషన్ సిందూర్‌పై ఎట్టకేలకు చర్చ సాగింది. దీనిపైనా ఈకలు పీకాలని చూశారు. దేశ సార్వభౌమత్వానికి, దేశ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయాల్లో కూడా విపక్షాలు ఐక్యత ప్రదర్శించలేక పోయారు. అన్నింటికి మించి సిందూర్ పేరు పెట్టడంపై జయాబచ్చన్ అభ్యంతరం తెలపడం ఆమె అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. పేరు ఏది పెట్టాలి.... ఉగ్రవాదులను ఎప్పుడు చంపాలి... ఉగ్రవాదులు పాక్‌కు చెందిన వారేనా...కాశ్మీర్‌లోకి వారెలా వచ్చారు... ఎందుకు యుద్ధం ఆపారు.. వంటి సమస్యలు తప్ప ఉగ్రమూకలను ఉసిగొల్పిన పాక్‌ను పీచమణిచామా లేదా అన్నది ఎవ్వరూ మాట్లాడలేదు. ఏం మాట్లాడితే రాజకీయంగా లబ్ది కలుగుతుందో అదే మాట్లాడాలని విపక్ష సభ్యులు నిర్ణయించారు. వారు కాలం గడిపితే చాలని అధికార బిజెపి పక్షం కూడా ఆశిస్తోంది. అసలు సమస్యలు ప్రస్తావించడం బిజెపికి కూడా ఇష్టం లేదు. బీహార్ ఓట్ల సవరణ కూడా ఇలాంటిదే. దీనిపై రచ్చ చేయడం ద్వారా లబ్దిపొందాలన్న లక్ష్యం తప్ప ప్రజలపై వీరికి ప్రేమ లేదు. ప్రజలు ఏమైతే మాకేంటన్న ధోరణితో మన ఎంపిలు పార్లమెంటును ఉపయోగించుకుంటున్నారు. ధర్మస్థలిలో ఆక్రందనలు వినిపించడం లేదు. అక్కడ అధికారంలో కాంగ్రెస్ న్యాయబద్దమైన తక్షణ విచారణకు పూనుకోలేదు. కేవలం సిట్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. దీనిని అత్యవసర కేసుగా గుర్తించి, అక్కడ నిజంగానే అమ్మాయిలన మానప్రాణాలు పోయాయా అని తర్కించడం లేదు. మహిళా ఎంపిలకు కూడా ధర్మస్థలి గురించి చర్చించాలన్న ఆలోచన రాకపోవడం దుర్మార్గం. సిందూర్ పేరెందుకు పెట్టారన్న జయాబచ్చన్ కనీసం ధర్మస్థలి ఘోరాలపై దృష్టి పెట్టివుంటే ఆమెను అభినందించేవారు. ఇకపోతే పార్లమెంటులో ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క సమస్య చర్చకు రావడం లేదు. ప్రజలు ఉద్యోగాలు లేక, ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. దీనిని ఎలా అధిగమిద్దామనే విషయంలో చర్చ లేదు. ఒక్కొక్క ఎంపి లక్షల్లో జీత భత్యాలు తీసుకుంటున్నారు. వారికి ప్రజల ఈతిబాధలు పట్టడం లేదు. ఎందుకంటే.. ఇటీవలి కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు ప్రముఖ కంపెనీలు రాత్రికిరాత్రే ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. వీరంతా రోడ్డున పడుతున్నారు. కేవలం ఖర్చులు తగ్గించుకునే క్రమంలో ఇలా చేస్తున్నారు. వీరి ఉద్యోగాలు పోవడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్న కంనెనీలపై చర్యలు లేవు. కోటి ఆశలతో ఐటి రంగాన్ని ఎంచుకున్న యువతరంలో కలవరాన్ని సృష్టిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంటే భవిష్యత్తుకు ఎటువంటి ఢోకా లేదన్న ఒకప్పటి పరిస్థితి ఇప్పుడు మారిపోతోంది. ఏ రోజు ఉద్యోగం ఉంటుందో, ఏ రోజు ఊడుతుందో తెలియని దుస్థితి నెలకొంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్),ఇన్ఫోసిస్ లాంటి సంస్థలు ఎడాపెడా ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. టిసిఎస్ తన ఉద్యోగుల్లో రెండు శాతం మందిని తొలగిస్తున్నట్లు– కొద్దిరోజుల క్రితం ప్రకటన చేసింది. టిసిఎస్ ఒక్కటే 12 వేల మందిని ఇంటికి పంపనుందని సమాచారం. పిడుగుపాటు లాంటి ఈ ప్రకటనతో టిసిఎస్ ఉద్యోగుల్లో కలకలం రేగింది. ఒక్క టిసిఎస్సే కాదు, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్, విప్రోల వంటి సంస్థలదీ ఇదే బాట. ఉద్యోగులను తొలగించడంలో ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో మిడ్‌లెవల్, సీనియర్ మేనేజర్లే అత్యధికులు. మన దేశంలో కొంతకాలంగా టెక్‌రంగం ఒత్తిడిలో కొనసాగుతోంది. సంస్థలు నష్టాల్లో లేనప్పటికీ, గతంతో పోలిస్తే లాభాలు ఆశించినట్లు లేవని చెబుతున్నారు. ఫలితంగా ఐటి సేవల్లో మందగమనం చోటుచేసుకుందన్న అభిప్రాయం వ్యక్తమవు తోంది. గ్లోబల్ క్లయింట్లకు తక్కువ ఖర్చుతో సేవలందించడమన్నది భారత టెకీ రంగం ప్రధాన వ్యూహంగా

కొనసాగుతున్న సంగతి తెలిసిందే.సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముఖ్యంగా 40 అంతకన్నా ఎక్కువ వయసున్న వారు ఉద్యోగాలను కోల్పోతే తిరిగి సంపాదించుకోవడం చాలా కష్టంగా మారుతోంది. చేస్తున్న ఉద్యోగాలపై ఉన్న నమ్మకంతో చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న దుస్థితి అక్కడక్కడా కనపడుతోంది. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని సంస్థలు ఉద్యోగులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతున్నాయి. అనధికారికంగా పనిగంటలు పెంచడం, పని ఇవ్వకుండా బెంచ్‌పై ఉంచి బెదిరింపులకు పాల్పడటం వంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో తీవ్ర అభద్రతా భావం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో చోటుచేసుకుంటోంది. మరోవైపు ఈ రంగంలో తగ్గుతున్న ఉద్యోగాల ప్రభావం హైదరాబాద్, బెంగళూరు వంటి చోట్ల అనుబంధ రంగాలపై కూడా పడుతున్నట్లు– పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! కంపెనీల లాభనష్టాల లెక్కలు ఎలా ఉన్నప్పటికీ కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. విధి నిర్వహణకు అవసరమైన నైపుణ్యాల పెంపు బాధ్యతను సంస్థలే స్వీకరించాలి. ఆ సాకుతో ఉద్యోగాలను తొలగించడం మానుకోవాలి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా తమ బతుకులలో పెరుగుతున్న సంక్షోభంపై ఉద్యమించాల్సి ఉంది. దేశీయ సంస్థలే కాదు, గ్లోబల్ టెక్ కంపెనీగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మైక్రోసాఫ్ట్ కూడా భారీ సంఖ్యలో ఉద్యోగులపై వేటు వేస్తోంది. ఈ ఏడాదిలోనే ఆ సంస్థ 15వేల మంది ఉద్యోగులను ఇళ్లకు పంపింది. మే నెలలో ఆరువేల మందిని, జులైలో 9వేల మందిని ఆ సంస్థ తొలగించినట్లు అందుబాటులో ఉన్న గణాంకాలు చెబుతున్నాయి. మైక్రోసాఫ్ట్ మొత్తం ఉద్యోగుల్లో ఇది నాలుగు శాతం! క్లౌడ్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఉద్యోగులను ఆ సంస్థ తొలగిస్తోంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ అధ్యయనం ప్రకారం ఈ ఏడాది జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 61వేల మందికిపైగా టెక్ రంగంలో ఉద్యోగాలు కోల్పోయారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ తదితర అంతర్జాతీయ సంస్థల ఉద్యోగులు ఈ జాబితాలో ఉన్నారు. 2019 తరువాత నుండి ఎంట్రీ లెవల్ ఉద్యోగుల నియామకం దాదాపు సగానికి పైగా తగ్గిపోయింది. రానున్న రోజుల్లోనూ ఈ పరిణామం కొనసాగనుంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం రోజురోజుకి పెరుగుతుండటంతో సాధారణ కోడింగ్, టెస్టింగ్ వంటి ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి. 'ఎఐ ఫస్ట్' సంస్కరణల్లో భాగంగా ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయంటూ సత్య నాదెళ్ల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హం. భారీ లాభాలు వస్తున్నప్పటికి ఉద్యోగులపై వేటు– వేయడాన్ని మైక్రోసాఫ్ట్ కొనసాగిస్తోంది. దీనికి ఎప్పటికప్పుడు ఏదో ఒక కారణాలను చెబుతూ తప్పించుకుంటున్నాయి. వీటిపై ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఈ సమస్యలపై పార్లమెంటులో ప్రస్తావించాల్సి ఉంది. ప్రభుత్వం కూడా సమాధానం ఇవ్వాల్సి ఉంది.

## భారత ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం

**కేంద్రంపై రాహుల్ విమర్శలు**

**న్యూఢిల్లీ,జూలై31(జై భీమ్ న్యూస్):**

భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిర్జీవ స్థితిలో ఉందని ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మినహా అందరికీ తెలుసునని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక వ్యవస్థను బిజెపి నాశనం చేసిందని ధ్వజమెత్తారు. భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ విమర్శ గురించి పార్లమెంట్ ఎదుట గురువారం మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా స్పందించారు. అవును, ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ ఈవిషయం తెలుసునని అన్నారు. ట్రంప్ వాస్తవాన్ని వెల్లడించినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. ఇందులో ఆశ్చర్యం లేదని, అదానీకి సహాయం అందించడం కోసం బిజెపి ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని అన్నారు. అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటుందని, ఆవిషయాన్ని ట్రంప్ స్పష్టం చేస్తారని, ట్రంప్ చెప్పినట్లు ప్రధాని మోడీ చేస్తారని అన్నారు. భారతదేశ దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు– ప్రకటించిన తర్వాత, భారత్,రష్యాల ఆర్థిక వ్యవస్థలు నిర్జీవమైనవని అమెరికా అధ్యక్షులు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# పాక్‌ను చేరదీస్తున్న ట్రంప్

**పాక్‌తో కలసి చమురు నిల్వల అభివృద్ది**
**పాక్ ఎప్పటికైనా భారత్‌కు చమురు విక్రయించగలదని వ్యాఖ్య**

**వాషింగ్టన్,జూలై31(జై భీమ్ న్యూస్):**

భారత్‌పై కత్తికట్టిన ట్రంప్ పాక్‌ను దువ్వే ప్రయత్నంలో ఉన్నారు. పాకిస్తాన్ తో కలిసి చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి పనిచేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా పాకిస్తాన్ ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మవచ్చని పేర్కొన్నారు. పాకిస్తాన్ తో మేము ఇప్పుడే ఒక ఒప్పందాన్ని చేసుకున్నాం. దీని ద్వారా పాకిస్తాన్, యునైటెడ్ స్టేట్స్ వారి భారీ చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి కలిసి పనిచేస్తాయి. ఈ భాగస్వామ్యానికి నాయకత్వం వహించే చమురు కంపెనీని మేము ఎంచుకునే పక్రియలో ఉన్నాము. బహుశా వారు ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మే అవకాశం ఉందని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. భారతదేశంపై 25శాతం సుంకం, భారత్, రష్యన్ సైనిక పరికరాలు, ఇంధన కొనుగోలుపై అదనపు జరిమానా ప్రకటించిన కొన్ని గంటల తర్వాత ట్రంప్ ఈ పోస్ట్ చేశారు. వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈసందర్భంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించవచ్చని వ్యాఖ్యానించారు. భారత దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన కొన్ని గంటల్లోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా, పాక్‌ల మధ్య ఒక వాణిజ్య ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా ఇరుదేశాలు చమురు నిల్వలను పెంచుకోవడంలో కలిసి పనిచేస్తాయన్నారు. అందుకోసం ఒక మంచి చమురు కంపెనీని ఎంచుకునే పక్రియలో ఉన్నామన్నారు. దీని కారణంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించొచ్చు అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది. ఇక, వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి అనేక దేశాల నాయకులతో మాట్లాడానని ట్రంప్ పేర్కొన్నారు. వారంతా యూఎస్‌ను సంతోషపెట్టాలని చూస్తున్నారన్నారు. అదేవిధంగా మరికొన్ని దేశాలు సుంకాల తగ్గింపు కోసం ప్రతిపాదనలు చేస్తున్నాయని తెలిపారు. ఇవన్నీ వాణిజ్య లోటును తగ్గించడంలో సహాయపడతాయన్నారు. ఈ ఒప్పందంపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందిస్తూ.. ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఒప్పందం భవిష్యత్తులో తమ భాగస్వామ్యం కొనసాగేందుకు ఉపయోగ పడుతుందన్నారు.టారిఫ్‌లు ప్రకటించిన అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. సుంకాలపై భారత్‌తో ఇంకా చర్చలు జరుపుతున్నామన్నారు. ఈసందర్భంగా మరోసారి బ్రిక్స్‌ను ప్రస్తావించారు. యూఎస్‌కు వ్యతిరేకంగా, డాలర్‌ను అణగదొక్కాలని బ్రిక్స్ దేశాలు చూస్తున్నాయని ఆరోపించారు. భారత్ కూడా ఆ కూటమిలో భాగమేనన్నారు. కానీ, అది జరగనివ్వనని స్పష్టంచేశారు. భారత ప్రధాని మోదీ తనకు మంచి స్నేహితుడని ఉద్ఘాటించారు. అయితే, వారు పెద్దఎత్తున సుంకాలు విధిస్తున్నారని ప్రస్తుతం వాటిని తగ్గించేందుకు ఆ దేశం సిద్ధమైందని పేర్కొన్నారు. మరోవైపు ట్రంప్ ప్రకటించిన సుంకాల ప్రభావంపై అధ్యయనం చేస్తున్నట్లు– భారత్ తెలిపింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.



## నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం

**ప్రమాణ స్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్**

**హైదరాబాద్,జూలై31(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణ హైకోర్టులో కొత్తగా నియమితులైన నలుగురు జడ్జిలు ప్రమాణ స్వీకారం చేశారు. చీఫ్ జస్టిస్ వీరితో ప్రమాణం చేయించారు. జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్, జస్టిస్ రామకృష్ణా రెడ్డి, జస్టిస్ సుద్దాల చలపతిరావు, జస్టిస్ గౌస్ మీరా మొహియుద్దీన్‌తో సీజే జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ప్రమాణం చేయించారు. హైకోర్టులో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు న్యాయమూర్తులు, లాయర్లు హాజరయ్యారు. హైకోర్టులో లాయర్లుగా ఉన్న ఈ నలుగురిని జడ్జిలుగా నియమించాలంటూ సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. దీంతో వారి నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 28న ఆమోదముద్రవేశారు. దీంతో రాష్ట్ర హైకోర్టులో జడ్జిల సంఖ్య 30కి చేరింది. మొత్తం 42 మంది జడ్జిలు ఉండాలి.

## ఎన్డీఎకు పన్నీర్ సెల్వం గుడ్‌బై

**చెన్నై,జూలై31(జై భీమ్ న్యూస్):**

తమిళ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది.దివంగత నేత జయలలితకు అత్యంత నమ్మకస్థుడుగా ఉన్నమాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం ఎన్డీయే నుంచి వైదొలగారు. ఈ మేరకు మాజీ మంత్రి, సెల్వంకు నమ్మినబంటు రామచంద్రన్ ప్రకటించారు. ఆయన ప్రకటిస్తున్న సమయంలో సెల్వం కూడా అక్కడే ఉన్నారు. మార్నింగ్ వాక్ సమయంలో ముఖ్యమంత్రి స్టాలిన్‌ను పన్నీర్ సెల్వం కలిశారు. పలు విషయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఎన్డీయే నుంచి వైదొలగుతున్నట్లు– ప్రకటించడం గమనార్హం. ఎన్డీయే కూటమితో పూర్తిగా సంబంధాలు తెంచుకున్నట్లు– ఆ ప్రకటనలో తెలిపారు. 2026 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పన్నీర్ సెల్వం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించనున్నట్లు– పేర్కొన్నారు. పొత్తుల గురించి ఇప్పుడు ప్రస్తావించాల్సిన సమయం కాదని, ఎన్నికల ముంగిట ఆ అంశం గురించి మాట్లాడతామని అన్నారు. మరోవైపు ఇటీవల సినీనటు–డు విజయ్ ప్రారంభించిన తమిళ వెట్రి కళగ (టీవీకే)తో ఓపీఎస్ చేతులు కలిపే అవకాశం ఉన్నట్లు– తెలుస్తోంది. పన్నీర్ సెల్వాన్ని విలేకరులు పొత్తుల అంశం గురించి ప్రస్తావించగా.. కాలమే చెబుతుంది అంటూ.. సమాధానం దాటవేశారు. పన్నీర్ సెల్వం ఒకానొక సమయంలో ఏఐఏడీఎంకేలో కీలకంగా వ్యవహరించారు. ఎన్డీయే కూటమిలోనూ ముఖ్యపాత్ర పోషించారు. అయితే, పార్టీలో ఏర్పడిన అంతర్గత కలహాలతో బహిష్కరణకు గురైన ఆయన.. సొంతంగా తన వర్గాన్ని విస్తరించుకున్నారు. తాజాగా ఎన్డీయే నుంచి కూడా బయటకు రావడం.. 2026 అసెంబ్లీ ఎన్నికల ముంగిట తమిళ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

## ట్రంప్ టారిఫ్ ఒత్తిళ్లకు తలొగ్గొద్దు

**కేంద్రానికి శశిథరూర్ సూచన**

**న్యూఢిల్లీ,జూలై31(జై భీమ్ న్యూస్):**

ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గదన్ని కాంగ్రెస్ సీనియర్ నేత,ఎంపి శశిథరూర్ అన్నారు. ఇఇ మన వాణిజ్యంపై తీవ్రప్రభావం చూపుతుందని అన్నారు. భారత దిగుమతులపై 25శాతం సుంకంతో పాటు అదనంగా జరిమానాలు విధిస్తున్నట్లు– అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ స్పందించారు. వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్న తరుణంలో ఇలాంటి ప్రకటన సరికాదన్నారు. గురువారం పార్లమెంటు వెలుపల విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'భారత వాణిజ్యానికి అమెరికా అతి పెద్ద మార్కెట్. మన ఎగుమతులే 87–90 బిలియన్ డాలర్ల వరకు ఉంటాయి. రష్యా నుంచి దిగుమతులు చేస్తున్నందుకు సుంకాలు, జరిమానా విధిస్తున్నట్లు– ట్రంప్ పేర్కొన్నారు. వాణిజ్య చర్చల్లో బేరసారాల కోసం ఇది హెచ్చరిక కావొచ్చు. టారిఫ్‌ల నేపథ్యంలో ఎగుమతులు తగ్గితే అది మనకు నష్టం కలుగుతుంది. ఇది మన జీడీపీపై కూడా ప్రభావం చూపించొచ్చు. అమెరికా డిమాండ్లు పూర్తిగా అర్థం లేనివిగా ఉన్నాయి. వాటిని ప్రతిఘటించే హక్కు భారత్‌కు ఉంది. వారిని సంతోషపెట్టడానికి మన జీవనోపాధిని పణంగా పెట్టలేం. మన అవసరాలను కూడా అగ్రరాజ్యం అర్థం చేసుకోవాలి' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ టారిఫ్‌ల విషయంలో మన దేశ విధానంపై నమ్మకం ఉందని థరూర్ పేర్కొన్నారు. తర్వాత ఎం జరుగుతుందనేది కొనసాగుతున్న చర్చలపై ఆధారపడి ఉంటు–ందన్నారు. అమెరికా ఒత్తిడికి లొంగి పోకుండా.. న్యూదిల్లీ జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తుందనే కారణం చూపుతూ.. భారత దిగుమతులపై ట్రంప్ 25శాతం సుంకాలతో పాటు– పెనాల్టీలు విధించారు. ఆగస్టు 1 నుంచి ఇది అమల్లోకి రానున్నట్లు– తెలిపారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో న్యూదిల్లీ ఒకటని ఈ సందర్భంగా మళ్లీ ఆరోపించారు. ఈ క్రమంలోనే రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తమకు సంబంధం లేదని ఆయన మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వారి ఆర్థికవ్యవస్థను మరింత పతనం చేసుకుంటు–న్నాయని వ్యాఖ్యానించారు.

## పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డన్ & సెర్చ్ ఆపరేషన్


**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

సాయంత్రం 5:00 గంటల నుంచి 7:00 గంటల వరకు స్థలం:మల్లన్న కాలనీ, దేవరయాంజల్ గ్రామం, శామీర్పేట మండలం,మెడ్చల్ జిల్లా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు,డిప్యూటీ పోలీస్ కమిషనర్,మెడ్చల్ జోన్ పర్యవేక్షణలో, పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లన్న కాలనీలో భారీ స్థాయిలో కార్డన్ %aు% సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడింది. ఈ ఆపరేషన్‌లో మొత్తం 285 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. వీరిలో సాయుధ బలగాలు, %ూూ, జజూ%, ట్రాఫిక్ విభాగాలు కూడా ఉన్నారు. ఆపరేషన్ సమయంలో 1 హోల్డింగ్ పాయింట్,11 కార్డన్ పాయింట్లు,3 వాహన తనిఖీ పాయింట్లు,3 పికప్ టీములు, 11 సెర్చ్ టీములు ఏర్పాటు చేశారు.

**తనిఖీల వివరాలు :** గృహాల సంఖ్య తనిఖీ చేసినవి 620 వ్యక్తుల సంఖ్య తనిఖీ చేసినవి 1884 వీరిలో ఇతర రాష్ట్రాలకు చెందినవారు:1484 స్థానికులు. 400 ఇతర రాష్ట్రాల వారిగా విభజన బీహార్ – 330 ఉత్తరప్రదేశ్ – 282 మహారాష్ట్ర – 260 కర్ణాటక – 180 ఝూర?ండ్ – 150 ఒడిశా – 175 ఇతర



రాష్ట్రాలు – 107 స్వాధీనం చేసుకున్న వస్తువులు బైక్‌లు (2 వీలర్లు) 35 ఆటోలు (3 వీలర్లు) 01 కారు (4 వీలర్లు) 01 గంజాయి సేవించిన 2 మంది అరెస్ట్ అవైధ మద్యం కేసులు: 2 (మొత్తం 74.200 లీటర్లు స్వాధీనం) లాంబింపులు చెల్లించినవి: 244 చలానాలు – మొత్తం రూ. 1,02,320/– హుక్కా,2 పాట్లు స్వాధీనం అవైధ గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రాలు: 2 స్వాధీనం చేసుకున్నవి: 63 సిలిండర్లు, 1 తూకం యంత్రం, 1 రీఫిల్లర్ గుట్కా ప్యాకెట్లు: 300




**పాల్గొన్న సిబ్బంది వివరాలు:**

డీసీపీలు 01 అడీసీపీలు 01 ఏసీపీలు03 ఇన్స్పెక్టర్లు11 SIT,ASIT46 హెడ్ కానిస్టేబుళు ,,కానిస్టేబుళ్లు హెూంగార్డులు 223 మొత్తం,285 మంది ఈ సోదాలు ప్రజల భద్రత పెంపు,అనుమానితులను గుర్తించటం,అవినీతిపై కఠిన చర్యలు తీసుకోవడం,నేర కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా చేపట్టబడ్డాయి.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం







**మహిళల హక్కులను కాపాడటానికి ఇది శక్తివంతమైన వేదిక**

**మహిళలు సఖి కేంద్రాన్ని ధైర్యంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు**

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

నూతన సఖి కేంద్రం (వన్ స్టాప్ సెంటర్) ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు, మేయర్ సుధారాణి. హన్మకొండ లోని లష్కర్ బజార్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చేసిన సఖి కేంద్రం వన్ స్టాప్ సెంటర్ ని స్థానిక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రభుత్వం సఖి కేంద్రాల ఏర్పాటును చేపట్టింది. ఇక్కడ మహిళలకు మానసిక, శారీరక, న్యాయ సహాయం ఒకే చోట అందించబడుతుంది. మహిళల హక్కులను కాపాడటానికి ఇది శక్తివంతమైన వేదిక అవుతుంది అని అన్నారు.మహిళలు సఖి కేంద్రాన్ని ధైర్యంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళల కు పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించడంలో రాజీ పడదని పేర్కొన్నారు.హనుమకొండ జిల్లా కేంద్రంలో అన్ని విధాలుగా అనుకూల వాతావరణంలో ఏర్పాటు చేయడం శుభపరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ములుకనూరు సహకార సంఘం సేవలు భేష్






**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ములుకనూరు పాల డెయిరీ, సహకార బ్యాంకును సందర్శించిన జిల్లా కలెక్టర్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ములుకనూరు మహిళా సహకార సంఘం ద్వారా నిర్వహిస్తున్న పాల డెయిరీ నిర్వహణ, అదేవిధంగా ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం అందిస్తున్న సేవలు బాగున్నాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని ములుకనూరు మహిళా సహకార పాల సంఘం (డెయిరీ), ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘంను హనుమకొండ జిల్లా కలెక్టర్ సందర్శించారు. పాల డియిరీని సందర్శించిన కలెక్టర్ మహిళా సహకార సంఘం ఆధ్వర్యంలో డెయిరీ ఎప్పుడు ప్రారంభించారు, ఎంత పెట్టుబడి, ఎలాంటి వనరులతో ప్రారంభించారు, గ్రామాలలో పాల సేకరణ ఎలా చేస్తారని, సేకరించిన పాల క్వాలిటీని ఎలా పరీక్షిస్తారని, రవాణా సదుపాయాలు, ప్రాసెసింగ్ ఏ విధంగా చేస్తుంటారని, రోజువారీగా ఎన్ని వేల లీటర్ల పాల సేకరణ జరుగుతుందని, మహిళా సంఘాల ప్రతినిధులకు ఎంత ప్రయోజనం కలుగుతుందని, ఏయే ప్రోడక్టకు లాభాలు వస్తుంటాయని డెయిరీ జీఎం భాస్కర్ రెడ్డిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డెయిరీ నిర్వహణకు సంబంధించిన అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ వీక్షించారు. డెయిరీలో గ్రామాల వారీగా సేకరించిన పాలను ఏ విధంగా పాశ్చరైజేషన్, శీతలీకరణ, పాల ప్యాకెట్ల తయారీ భాగాలు, రవాణా వాహనాలను కలెక్టర్ పరిశీలించి వాటిని గురించిన వివరాలను జీఎం భాస్కర్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం భీమదేవరపల్లి గ్రామంలో పాల సేకరణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ కేంద్రం ద్వారా రోజుకు ఎన్ని లీటర్ల పాల సేకరణ జరుగుతుంది, పాల నాణ్యతను పరీక్షించే విధానం, పాడి రైతులకు బిల్లుల చెల్లింపు గురించిన వివరాలను పాల సేకరణ కేంద్రం నిర్వహిస్తున్న మహిళలను కలెక్టర్ మాట్లాడి వాటి వివరాలను తెలుసుకున్నారు. అదేవిధంగా ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం ను సందర్శించిన జిల్లా కలెక్టర్ అక్కడికి వచ్చిన రైతులతో మాట్లాడారు. ఈ బ్యాంకు ద్వారా ఎన్ని రకాల లోన్లు ఇస్తున్నారని, లోన్ రికవరీ ఎలా చేస్తుంటారని, సేవింగ్స్ చేస్తున్న ఖాతాదారులకు ఎలాంటి సౌకర్యాలు అందిస్తున్నారని కలెక్టర్ అడగగా జీఎం రామ్ రెడ్డి, సీనియర్ మేనేజర్ వెంకటేశ్వరరావు వాటి వివరాలను తెలియజేశారు. సహకార రంగంలో దశాబ్దాలుగా మహిళా డెయిరీ, సహకార గ్రామీణ పరపతి సంఘం విజయవంతంగా సాగుతుండడం పట్ల కలెక్టర్ సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ స్ఫూర్తితోనే పరకాల మహిళా డెయిరీ చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మహిళా డెయిరీని సందర్శించారు. ఈ సందర్భంగా డి.ఆర్ డి.ఓ మేన శ్రీను, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, మహిళా సహకార సంఘం డైరెక్టర్లు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖలో ఈ ఆఫీసు సర్వీసును ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ




**ఇక పారదర్శకంగా ఫైళ్ల క్లియరెన్స్**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖలో ఫైల్స్ క్లియరెన్స్ పనితీరును వేగవంతం చేసేందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రాధాన్యతనిస్తున్నారు. గురువారం తెలంగాణ సచివాలయంలో దేవాదాయ శాఖకు సంబంధించి ప్రధాన కార్యాలయం కమిషనరేట్‌లో ఈ-ఆఫీస్ సర్వీసును మంత్రి ప్రారంభించారు. ఈ కొత్త విధానం ద్వారా దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో పెండింగ్ ఫైల్ వ్యవహారాలు వేగంగా, పారదర్శకంగా ముందుకు వెళ్ళనున్నాయి. ఈ ప్రారంభ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ ఎస్. వెంకటరావు తదితరులు ఉన్నారు.

**దేవాదాయ శాఖలో పాలనా సంస్కరణలకు ఊతం – మంత్రి కొండా సురేఖ**

ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఈ-ఆఫీస్ వల్ల దేవాదాయ శాఖలో సంస్కరణలు జరుగుతాయని, ఇదొక గొప్ప ముందడుగు అని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ఈ-ఆఫీసు ద్వారా ఫైల్స్ త్వరగా, ఆలస్యం లేకుండా క్లియర్ చేయవచ్చన్నారు. డిజిటల్‌గా అన్నీ ట్రాక్ అవుతాయన్న కారణంగా సిబ్బంది మధ్య అపోహలు ఉండవన్నారు. అలాగే, ఫైల్స్ మాయం కావడం, తడిసిపోవడం, దొంగతనం లేదా అగ్ని ప్రమాదాల్లో నష్టం చెందడం లాంటి సమస్యలు ఉండవన్నారు. ఎక్కడినుంచైనా, ఎప్పుడైనా ఫైల్స్ క్లియర్ చేసే అవకాశం ఉంటుందని వివరించారు. ఉన్నతాధికారులు, ఈ-ఆఫీసు వల్ల వారి కార్యాలయాల్లో భౌతికంగా ఉండాల్సిన అవసరం లేదన్నారు. అత్యవసర ఫైల్స్‌ను ప్రత్యేకంగా గుర్తించేందుకు ట్యాగ్ చేయవచ్చని తెలిపారు. కొద్ది రోజుల్లో యాదగిరిగుట్ట టెంపుల్ సర్వీసులను కూడా డిజిటలైజ్ చేస్తామని, అనంతరం రాష్ట్రంలోని 30 పెద్ద దేవస్థానాలల్లో ఈ ఆఫీసు సర్వీసులు వినియోగిస్తామన్నారు. దీంతోపాటు పీఏలు, సీసీలు లాంటి మధ్యవర్తుల జోక్యం చాలా తక్కువవుతుందన్నారు. ఈ-ఆఫీస్ సాఫ్ట్‌వేర్‌ను నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసి) అభివృద్ధి చేసిందని శైలజా రామయ్యర్ తెలిపారు. దీంతోపాటు అప్లికేషన్ నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు ఉండబోవని, పారదర్శకతకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ఎన్ఐసీ జాయింట్ డైరెక్టర్ రాఘవాచారి, టెక్నికల్ మేనేజర్ సవిత హాజరయ్యారు.

**ఈ-ఆఫీసు ద్వారా కారుణ్య నియామకానికి మంత్రి సురేఖ ఆమోదం**

ఈ-ఆఫీసు ప్రారంభోత్సవంలో భాగంగా మంత్రి కొండా సురేఖ మొదటి ఫైల్‌ను ఈ-అప్లికేషన్ ద్వారా ఆమోదించారు. ఒక కారుణ్య నియామక ప్రక్రియను పూర్తి చేశారు. నవీన్ కుమార్ అనే వ్యక్తికి తన తండ్రి మరణించగా దేవాదాయ శాఖలో ప్రభుత్వ ఉద్యోగాన్ని మంత్రి సురేఖ మంజూరు చేశారు. ఈ-ఆఫీసు ప్రక్రియను విజయవంతంగా చేసినందుకు దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. వెంకటరావును మంత్రి అభినందించారు. గత 15 రోజులుగా కమిషనర్ స్వయంగా కంప్యూటరైజేషన్ పనులను పర్యవేక్షించారని కొనియాడారు. ప్రతి సిబ్బందికి తగిన శిక్షణ కల్పించారని, ఈ ప్రాజెక్ట్ విజయవంతంగా అమలులోకి రావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.

## ఆగస్టు10న శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఆగస్టు 10వ తేదీ హైదరాబాద్ రవీంద్రభారతిలో జై గౌడ ఉద్యమం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో వట్టికూటి రామారావు గౌడ్ అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయడం కోసం జిల్లాల వైస్ గా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా గురువారం వరంగల్ జిల్లా అధ్యక్షులు మార్క రవి గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సోల్తి కిరణ్ గౌడ్ అధ్యక్షతన ఈరోజు కాకతీయ యూనివర్సిటీ సెకండ్ గేట్ వద్ద జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు చేతులమీదుగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది జిల్లా అధ్యక్షులు మార్క రవి గౌడ్ మాట్లాడుతూ ఆగస్టు 10వ తారీఖు రవీంద్రభారతిలో జరిగే సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను వరంగల్ నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని పిలుపునివ్వడం జరిగింది. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గౌడ సంఘం నాయకులు బొనగాని యాదగిరి గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, అనంతుల రమేష్ గౌడ్, నకిర కంటి మోహన్ గౌడ్, పులి మోహన్ గౌడ్, వినోద్ వెంకన్న గౌడ్, మెరుగు రాజేష్ గౌడ్, కొయ్యడి అంజయ్య గౌడ్, కుమార్ గౌడ్, బొమ్మగాని వెంకటేష్ గౌడ్, చిర్ర రాజేష్ గౌడ్, బండి రాకేష్ గౌడ్, గిరి కత్తుల సాయిబాబా గౌడ్, అన్వేష్, నరేష్, సింహాద్రి, నాగరాజు, వెంకటేష్, వంశీ తదితరులు పాల్గొనడం జరిగినది.

## మెట్టుపల్లి నాగరాజు కుటుంబానికి పూర్వవిద్యార్థుల ఆర్థిక సహాయం అందజేత

**ఆపదలో మేమున్నామంటూ అంబాల జడ్పీహెచ్ఎస్ 2005 - 06 పూర్వ విద్యార్థుల తోడ్పాటు..**



**హన్మకొండ జిల్లా (కమలాపూర్) జై భీమ్ న్యూస్**

అనారోగ్యంతో అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకొచ్చి ఆర్థిక సహాయం అందజేసిన అంబాల గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల 2005 - 06 పదవ తరగతి పూర్వ విద్యార్థులు. కమలాపూర్ మండలం అంబాల గ్రామంలోని మెట్టుపల్లి నాగరాజు ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న 2005 - 06 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు 104 మంది పూర్వ విద్యార్థిని, విద్యార్థులు తమ వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు స్నేహితురాలు మాట్లాడుతూ ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని అందరితో మమేకమై కలిసి మెలిసి కష్టసుఖాలను పాలు పంచుకుని ఆప్తమిత్రుల దూరం అవడం చాలా బాధాకరమన్నారు. అకాల మరణం పొందిన నాగరాజు మా మధ్య భౌతికంగా లేకున్నా అతని భావాలు మాపై చూపిన ఆదరాభిమానాలు ఎన్నటికీ మా మధ్య ఉంటాయన్నారు. మిత్రుడు నాగరాజుకు కుటుంబానికి ఎల్లవేళలా తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు. ఈ పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయ సహకారాలలో గోల్కొండ రాజ్ కుమార్, గోల్కొండ కిరణ్, దేశిని నాగరాజు, సప్పిడి ప్రభాకర్, జి నాగ తిరుమల, టి త్రివేణి, రహిమా బేగం, గోల్కొండ సరిత, సమీనా బేగం, కుమ్మరి గోపి, శీలం రాజేందర్, బోయిని యాకూబ్, ఉడుతబోయిన రాజు, జేరిపోతుల కిషోర్, కంకటి రాజు, సిద్ధం రాజు, శివరాత్రి తిరుపతి, నాయకం వెంకటేష్, ముదుదే శ్రీకాంత్, ముప్పు రాజేష్, బోయిని శ్రీధర్, తోనే రామారావు, గుర్రం శివప్రసాద్, గోల్కొండ శ్రీకాంత్, బొడుగే రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ఓ అవినీతి శాస్త్రవేత్త: మాణిగం ఠాకూర్

**అమరావతి,జూలై31(జై భీమ్ న్యూస్):**

మాజీ సీఎం, వైకాపా అధినేత జగన్ ఓ అవినీతి శాస్త్రవేత్త అని ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మాణికం ఠాగూర్ వ్యాఖ్యానించారు. మద్యం ముడుపుల కేసులో రూ. 11 కోట్లు దొరకటంపై ఆయన స్పందించారు. 'తొలి విడతలో రూ. 11 కోట్ల మద్యం ముడుపులు పట్టు-బడ్డాయి. జగన్ చేసిన దోపిడీ నగదు ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉంది. మొత్తం రూ. 3,500 కోట్ల స్కామ్ జరిగింది. మద్యం ముడుపులతోనే సినిమాలు, ఆస్పత్రులు నిర్మించారు. ఆ డబ్బుతోనే షెల్ కంపెనీలు ఏర్పాటు- చేశారు. ఈ కుంభకోణంలో మనీలాండరింగ్ జరిగింది. జగన్ పరిపాలన చేయలేదు.. అవినీతి ముఠాను నడిపారని విమర్శలు గుప్పించారు.

# పోలీస్ వృత్తిలో నైపుణ్యం సాధించేందుకు డ్యూటీ మీట్‌లు దోహదపడుతాయి





**తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ అభిలాష బిస్ట్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

పోలీస్ అధికారులు తమ వృత్తిలో నైపుణ్యం సాధించేందుకుగా పోలీస్ డ్యూటీ మీట్‌లు ఎంతగానో దొహదపడుతాయని తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధ్వర్యంలో పి.టి.సి మామూనూర్ వేదికగా ఎర్పాటు రెండవ తెలంగా పోలీస్ డ్యూటీ మీట్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ అభిలాష్ బిస్ట, అడిషినల్ డీజీపీ మహేష్ భగవత్, ఈ డ్యూటీ మీట్‌ను ప్రారంభించారు. నేటి నుండి మూడు రోజుల పాటు జరగన్న ఈ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్‌లో రాష్ట్రంలో ఏడు జోన్లతో పాటు సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ కమిషనరేట్లు, సిఐడి ఇంతెలిజెన్స్,యాంటీ నార్కోటిక్ బ్యూరో,సైబర్ సెక్యూరిటీ వింగ్, జి.ఆర్.పి, ఐటీఅండ్‌టి, అక్టోపస్, గ్రేహౌండ్స్ విభాగాలకు చెందిన సూమారు నాలుగు వందలకుపైగా పోలీస్ అధికారులు, సిబ్బంది సైటిఫిక్ ఎయిడ్, యాంటీ సబటేజ్ చెక్,కంప్యూటర్,డాగ్ స్క్వాడ్, ప్రోపెషనల్ ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీలకు సంబంధించిన 25 విభాగాల్లో పోటీ పడనున్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకల సందర్భంగా ఈ పోటీల్లో పాల్గోన్న పోలీస్ అధికారులు నిర్వహించిన అనంతరం క్రీడాలో ముఖ్య అతిధి చేతుల మీదుగా డ్యూటీ మీట్ జెండాను ఎగురు వేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి మాట్లాడుతూ నూతన ఉత్తేజంతో ఈ పోటీల్లో పాల్గోన్న అధికారులకు ముందుగా అభినందనలు తెలియజేస్తూ దేశంలో నేర దర్యాప్తుతో పాటు అన్ని విభాగాల్లో తెలంగాణ మొదటి రెండు స్థానాల్లో నిలువడం సంతోషించదగ్గ విషయమని మీరందరు కష్టపడి పని చేయడం ద్వారా మనకు ఈ కీర్తి ప్రతిష్ఠలు వచ్చాయని, అలాగే జాతీయ స్థాయిలో డ్యూటీ మీట్‌లో చక్కటి ప్రతిభ కనబరి అన్ని విభాగాల్లో పతకాలను సాధిస్తారని ఆశిస్తూన్నాని. మీరందరిపై నమ్మకం వుంది. మీరందరు కఠినంగా సాధన చేస్తే తప్పక విజయం సాధిస్తారని. అడిషినల్ డీజీపీ మహేష్ భగవత్ మాట్లాతూ వరంగల్‌లో పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం ఇది రెండవ సారని, గతంలో 2008 ఇక్కడ డ్యూటీ నిర్వహించడం జరిగిందని, ఇటీవల జరిగిన 68వ జాతీయ స్థాయి డ్యూటీ మీట్‌లో తెలంగాణ పోలీసులు 18 పతకాలు సాధించిన తోలి రాష్ట్ర పోలీస్‌గా తెలంగాణ ఘనత సాధించిందని. ఇదే రీతిలో త్వరలో జరిగే జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలను సాధించేందుకు ప్రతి కృషి చేయాలని తెలిపారు. అంతకు ముందు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణపై వివరించారు. ఈ కార్యక్రమములో సిఐడి డీఐజీ నారాయణ నాయక్, ఏస్పీ రాంరెడ్డి, డిసిపిలు అంకిత్‌కుమార్, షేఖ్ సలీమా, రాజమహేంద్రనాయక్, పిటిసి ప్రిన్స్‌పాల్ పూజ, కమాండెట్లు రాంకుమార్, రామకృష్ణతో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలు ఉండాలి

**స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు, జేఎన్ఎస్ లో తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణ పై హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ స్నేహ శబరీష్, జిడబ్ల్యుఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం. నేడు (శుక్రవారం) ఉదయం జేఎన్ఎస్ ను సందర్శించనున్న ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులు. హనుమకొండ జిల్లాలో ఏర్పాటు చేస్తున్న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండాలని, జేఎన్ఎస్ లో తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్న స్పోర్ట్స్ స్కూల్ లో అవే ప్రమాణాలు ఉండాలని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు, జేఎన్ఎస్ లో తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణ పై ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్. నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ స్నేహ శబరీష్, జిడబ్ల్యుఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు కు కావాల్సిన వసతులు, జేఎన్ఎస్ లో ఏర్పాటు చేయనున్న తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణకు కావాల్సిన సదుపాయాల గురించి జిల్లా యువజన క్రీడాధికారి అశోక్ కుమార్, స్పోర్ట్స్ అథారిటీ అధికారులను ఎమ్మెల్యేలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో తెలంగాణలోనే అత్యుత్తమ సౌకర్యాలు ఉండాలన్నారు. ఇందుకు కావాల్సిన ఏర్పాట్ల గురించి స్పోర్ట్స్ అధికారులు తగిన ప్రణాళిక రూపొందించాలన్నారు. తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ఇంటర్మీడియట్ వరకూ విద్యను అందించినట్లయితే అండర్-19వరకు వివిధ క్రీడల్లో రాణించే అవకాశం కలుగుతుందన్నారు. వరంగల్ లో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర స్పోర్ట్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్ ను కూడా కలిసి స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు గురించి వివరించినట్లు తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ అధికారులు ఎలాంటి ఆలస్యం చేయకుండా హనుమకొండ జేఎన్ఎస్ లో ఏర్పాటు చేస్తున్న తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్లో సౌకర్యాలు కల్పించాలని, మరమ్మతులు చేయించి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్లో ఇండోర్ అవుట్ డోర్ హాస్టల్స్ సౌకర్యం ఉండాలని, తరగతి గదులు వాటర్ సప్లై, ట్రాక్స్, తదితర వసతులు ఉండాలన్నారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వ నుండి మంజూరు చేయిస్తామన్నారు. తాత్కాలిక స్పోర్ట్స్ స్కూలులో గేమ్స్, స్పోర్ట్స్ కు సంబంధించిన క్రీడా పరికరాలు ఉండాలని పేర్కొన్నారు. జిల్లాలో స్పోర్ట్స్ స్కూలు ఏర్పాటుకు కావలసిన భూమిని త్వరగా గుర్తించి ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ కు సూచించారు. తాత్కాలికంగా స్పోర్ట్స్ స్కూల్ ను నిర్వహిస్తూనే శాశ్వత స్పోర్ట్స్ స్కూల్ ను పూర్తి చేసేందుకు స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, ఇతర శాఖల అధికారులు కృషి చేయాలి అన్నారు. హైదరాబాద్ లోని హకీంపేట స్కూల్ కంటే బెస్ట్ స్కూలు జిల్లాలో ఏర్పాటుకు స్పోర్ట్స్ అథారిటీ అధికారులు కృషి చేయాలన్నారు. స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలలో స్పోర్ట్స్ అథారిటీ అధికారులు తమకు గైడ్ గా వ్యవహరించాలన్నారు. హనుమకొండలోని జేఎన్ఎస్ లో ఏర్పాటు చేయనున్న తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ భవనాలకు మరమ్మతులు, పునరుద్ధరణ పనులను చేయించేందుకు ఆర్ అండ్ బి, స్పోర్ట్స్ అథారిటీ అధికారులు సంయుక్తంగా పర్యవేక్షణ చేయాలన్నారు. మౌలిక వసతుల కల్పనకు, భవనాలలో మరమ్మతులు పునరుద్ధరణ పనుల పరిశీలనకు తనతోపాటు ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, కలెక్టర్ స్నేహ శబరీష్, ఇతర అధికారులతో కలిసి శుక్రవారం ఉదయం పరిశీలిస్తామని, అక్కడే ఆయా అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ ను ఎమ్మెల్యే ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయనున్న భవనాలకు మరమ్మతులు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణకు సరిపోను నిధులు ఉండాలని, జిల్లాలో అత్యున్నత ప్రమాణాలతో కూడిన స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు సరిపోను ల్యాండ్ ను ఇద్దామన్నారు. వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ అందరం కలిసి స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేద్దామన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ జేఎన్ఎస్ లో తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ కు ఆగస్టు 15 నుండి ఆపరేషన్లైజ్ కావాలన్నారు. స్పోర్ట్స్ స్కూల్ కు కావాల్సిన 20 ఎకరాల భూమిని గుర్తించి దానికి సంబంధించిన నివేదికను ప్రభుత్వానికి అందించనున్నట్లు తెలిపారు. జేఎన్ఎస్ లో ఏర్పాటు చేసే తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ భవనాలకు చేపట్టాల్సిన మరమ్మతులకు సంబంధించి ఆర్ అండ్ బి పర్యవేక్షణ చేసి నివేదికను రేపటి వరకు అందజేయాలన్నారు. జిల్లా యువజన క్రీడా అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల వరకు హనుమకొండ జేఎన్ఎస్ లోని భవనాలు, ఇండోర్ స్టేడియంలోని భవనాలకు మరమ్మతు చేయాలన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఈఈ అశోక్ కుమార్ మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణకు కావలసిన వాటి గురించి ప్రతిపాదనలు అందిస్తే నిధులు మంజూరయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండీ. అజీజ్ ఖాన్, స్పోర్ట్స్ అథారిటీ టెక్నికల్ డిడి చంద్రారెడ్డి, కుడా పీఓ అజిత్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పులిచింతల నుంచి భారీగా వరదనీరురాక

**విజయవాడ,జూలై31(జై భీమ్ న్యూస్):**

పులిచింతల నుంచి వరద నీరు నిలకడగా వస్తోందని.. దీంతో ప్రకాశం బ్యారేజ్ అన్ని గేట్లు- పైకిఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నామని, లోతట్టు ప్రాంతాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ గురువారం అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలంలో పర్యటించారు. చినలంక, పెద్దలంక, ఫెర్రీ తదితర ప్రాంతాలను సందర్శించి.. వరద ఉధృతి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ బ్యారేజీకి ఎగువన, దిగువన ఉన్న ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని.. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటు-లో ఉండేలా ఆదేశాలిచ్చామన్నారు. గురువారం సాయంత్రం నాటికి వరద ఉధృతి మూడు లక్షల క్యూసెక్కులకు చేరుకునే అవకాశమున్నందున కృష్ణానది పరీవాహక ప్రాంతాల ప్రజలు వాగులు, వంకలు, కాలువలు వంటివి దాటే ప్రయత్నం చేయొద్దని.. చేపల వేటకు వెళ్లడం, పశువులు, గొర్రెలు, మేకలు వంటివాటిని వదలడం చేయొద్దని సూచించారు. నది వైపు వెళ్లకుండా పిల్లలను కూడా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. వరదకు సంబంధించి ప్రజల నుంచి సమస్యలను తెలుసుకునేందుకు, ఆ సమస్యల పరిష్కారానికి తక్షణం స్పందించి, క్షేత్రస్థాయిలో సమన్వయ శాఖల బృందాలను అప్రమత్తం చేసేందుకు జిల్లా కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేశామని.. ఇది 24 గంటలూ పనిచేస్తుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా సిద్ధంగా ఉన్నాయన్నారు. వరద పరిస్థితిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అయితే జాగ్రత్తగా ఉండాలని, అధికారులు, సిబ్బంది చేసిన సూచనలను పాటించాలని సూచించారు. కలెక్టర్ వెంట విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన తదితరులు ఉన్నారు.

# భద్రకాళి నూతన ఈఓగా రామల సునీత బాధ్యతలు స్వీకరణ





**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ జిల్లా కేంద్రంలో శ్రీ భద్రకాళి ఆలయం లో నూతన ఈఓగా రామల సునీత బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఈఓ రామల సునీత మాట్లాడుతూ భద్రకాళి ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పడుతారని ఆలయంలో అమ్మవారి దర్శనానికి విచ్చేస్తున్న భక్తులకు ప్రముఖులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసుకోవడంలో మమేకమై ఉంటామని పేర్కొన్నారు. అనంతరం భద్రకాళి అమ్మవారి ప్రధాన పూజారి శ్రీ భద్రకాళి శేషు, ఆలయ సూపరిండెంట్ విజయ్ కుమార్, ఆలయ సిబ్బంది ఈఓ సునీతకు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# నందిగామలో దారుణమైన ఘటన

**8వ తరగతి విద్యార్థినితో 40 ఏళ్ల వ్యక్తికి పెళ్లి**
**డబ్బుందని 40 ఏళ్ల వ్యక్తితో సంబంధం కుదిర్చిన మధ్యవర్తి**
**మే 28న బలవంతంపు వివాహం**
**చదువుకోవాలని ఉందని పాఠశాల హెడ్మాస్టర్‌ను బాలిక ఆశ్రయించడంతో విషయం వెలుగులోకి**
**బాలిక ఫిర్యాదుతో బాలిక తల్లి, వరుడు, మధ్యవర్తి, వివాహం జరిపిన పూజారిపై కేసు నమోదు**
**రెండు నెలల కింద ఘటన**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

రంగారెడ్డి జిల్లాల్లో బాల్య వివాహం కలకలం రేపింది. 13 ఏళ్ల బాలికను 40 ఏళ్ల వ్యక్తి వివాహం చేసుకున్నాడు. అయితే బాలిక తాను చదువుతున్న స్కూల్ ఉపాధ్యాయులకు ఈ విషయం తెలియజేయడంతో రెండు నెలల కిందట జరిగిన ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.. ఆ వివరాలలోకి వెళితే.. రంగారెడ్డి జిల్లా నందిగామకు ఓ మహిళ భర్త కొన్నేళ్ల కిందట చనిపోయాడు. ఆమెకు అప్పటికే ఒక కొడుకు, కూతురు ఉన్నారు. ఆమె కూతురు (13) ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది. ఆ మహిళ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుంది.అయితే కొన్ని నెలల కిందట కూతురికి పెళ్లి చేయాలని ఆమె భావించింది. కుటుంబ పోషణ భారం కావడంతో ఈ నిర్ణయం తీసుకుంది.ఈ క్రమంలోనే ఓ మధ్యవర్తిని ఆశ్రయించింది. అయితే మధ్యవర్తి రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంకు చెందిన ఓ 40 ఏళ్ల శ్రీనివాస్ గురించి చెప్పాడు. అతడికి ఆస్తి బాగా ఉందని తెలిపాడు.ఈ క్రమంలోనే మే 28న ఓ గుడిలో బాలికకు 40 ఏళ్ల వ్యక్తితో వివాహం జరిపించారు. అయితే బాలిక మైనర్ కావడం, ఆమె ఇష్టం లేకుండా పెళ్లి జరగడంతో ఈ విషయాన్ని స్కూల్ టీచర్‌కు తెలియజేసింది. దీంతో వారు మండల అధికారులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. బాలిక తల్లి, పెళ్లికొడుకు శ్రీనివాస్, మధ్యవర్తి, వివాహం జరిపించిన పూజారిపై బాల్య వివాహ నియంత్రణ చట్టం కింద (ప్రొహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్, 2006) పోలీసులు కేసు నమోదు చేశారు.అనంతరం బాలికను రెస్క్యూ హోంకు తరలించారు. ఇక, ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

# సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం..

**న్యాయమూర్తికి కృతజ్ఞతలు**
**మాజీ మంత్రి కేటీఆర్**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ దేశం యొక్క ప్రజాస్వామ్య నిర్మాణం హానికరమైన పద్ధతుల ద్వారా క్షీణించకుండా చూసుకున్నందుకు గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తికి మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాలను పటిష్ఠం చేయాలని, ఫిరాయింపులపై ఆటోమేటిక్ రద్దు చేయాలని తన పంచ న్యాయ్‌లో వాదించిన రాహుల్ గాంధీ ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తారని ఆశిస్తున్నాను. మిస్టర్ గాంధీ, మీ స్వంత ఉపదేశాలకు కట్టుబడి ఉండమని నేను మీకు చెబుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. గౌరవనీయులైన స్పీకర్ పదవిని మీరు, మీ పార్టీ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికి ఉపయోగించుకోరని నేను ఆశిస్తున్నాను. ఈ 10 మంది ఎమ్మెల్యేలు అక్రమంగా కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రతిరోజూ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అంగీకరించడానికి పెద్దగా పరిశోధన అవసరం లేదు అని కేటీఆర్ తెలిపారు.

**లీగల్ టీమ్స్, బీఆర్ఎస్ సైనికులకు ధన్యవాదాలు..**

కష్టకాలంలో మాకు అండగా నిలిచిన లీగల్ టీమ్స్, బీఆర్ఎస్ సైనికులకు ధన్యవాదాలు. నేను అర్థం చేసుకున్నట్లుగా, 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు మాకు మూడు నెలల సమయం ఉంది. పనిలోకి వెళదాం బాయ్స్! అని కేటీఆర్ పిలుపునిచ్చారు. సత్యమేవ జయతే.. జై కేసీఆర్! జై తెలంగాణ! అని కేటీఆర్ నినదించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## నెల్లికుదురు మండలంలో బీసీ పొలిటికల్ జేఏసీ ఉద్యమం ఉధృతం

వరిపల్లి అనిల్ కుమార్



హైద్రాబాద్ (ఘట్‌కేసర్) జై భీమ్ న్యూస్

జేబీ కన్వెన్షన్ హాల్‌లో బీసీ ఉద్యమ రథసారధి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ హరిశంకర్ గౌడ్ అధ్యక్షతన బీసీ రాజ్యాధికార సాధన బహిరంగ సభ గురువారం ఘనంగా విజయవంతం జరిగింది. ఈ సదస్సులో నెల్లికుదురు మండలానికి చెందిన బీసీ యువ నాయకులు విస్తృతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ పొలిటికల్ జేఏసీ నాయకుడు వరిపల్లి అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి మండలంలో బీసీ ఉద్యమం వేగంగా విస్తరిస్తోంది అని నెల్లికుదురు మండలంలో ఇప్పటికే బీసీ పొలిటికల్ జేఏసీ కమిటీ ఏర్పాటు చేశాం మరియు త్వరలో ప్రతి గ్రామంలో బలమైన కమిటీలను నిర్మించి బీసీ హక్కుల కోసం ఉద్యమాన్ని ఊపందిస్తాం అని తెలిపారు. అలాగే, త్వరలో నెల్లికుదురు మండలంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారు ఆధ్వర్యంలో బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ హరిశంకర్ అధ్యక్షనతో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు తుది ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మండలం నుండి శరత్ కుమార్, గున్నల వినయ్ గౌడ్, చిట్యాల బాలరాజ్, కనుగుల సురేష్, ఎర్రోళ్ల ప్రకాష్, నాలాపురాజు చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## కే.యూ ఇండోర్ స్టేడియంలో ఎన్‌సిసి 8వ రోజు క్యాంపు సందర్భంగా సంస్కృతిక కార్యక్రమాలు



జై భీమ్ న్యూస్ కే యూ క్యాంపస్

కాకతీయ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో ఎన్ సి సి. పదవ తెలంగాణ బెటాలియన్ వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలో పది రోజుల క్యాంపులో భాగంగా 8వ రోజు క్యాంప్ కమాండెంట్ కల్నల్ ఎస్ఎస్ రామదురై అధ్యక్షతన జరిగిన సంస్కృతిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈరోజు వరంగల్ గ్రూప్ కమాండర్ కల్నల్ సచిన్ అన్నారావ్ నిమ్బాల్కర్ మీర్ చక్ర ముఖ్యఅతిథిగా హాజరైనారు. 8 రోజుల క్యాంపు కార్యక్రమాలను క్యాంప్ కమాండెంట్ రామదురై వివరిస్తూ, మాట్లాడుతూ ఎన్సిసి క్యాడే ట్స్ 24 జూలై నుండి ఆగస్టు రెండో తేదీ వరకు కొనసాగుతున్న అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ 6- ద్వారా ఎంతో నైపుణ్యాన్ని పొందారు అని క్రమశిక్షణకు మారుపేరైన ఎన్ సిసి ఇతర విద్యార్థులకు ఒక ఆదర్శమని, కడెట్స్ జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి ఎన్సిసి ఎంతో ఉపయోగపడుతుందని క్రమశిక్షణ కలిగిన క్యాడేట్స్ ,దేశభక్తితో, దేశ సేవ కోసం భారత ఆర్మీలో ప్రవేశించాలని ఇలాంటి క్రమశిక్షణ కలిగిన క్యా డే ట్స్ దేశ రక్షణకు పునాదిరాళ్లుగా ఉంటారని క్యాంప్ కమాండెంట్ తెలిపారు. క్యాడే ట్స్ యొక్క డ్రిల్లు ,సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకర్షించాయి సమైక్యభావం స్ఫూర్తి ఎన్ సిసి ద్వారా మాత్రమే సాధ్యమైతుందని, దేశ సమైక్యతకు, సమగ్రతకు ఎన్ సి సి. క్యాడే ట్స్ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని. దేశ రక్షణలో సైన్యానికి సెకండ్ లైన్ గా ఎన్ సి సి. ఉంటుందని ఎన్ సి సి.లో ప్రవేశాలు పొందారు అంటీనే దేశ రక్షణలో భాగస్వాములు అయినట్టు అని, మంచి పౌరులుగా దేశ అవసరాల కోసం సిద్ధమైన అయినారు అని రామదురై తెలిపారు ఈ 10 రోజుల క్యాంపులో భాగంగా 8 రోజులు జరిగిన శిక్షణ కార్యక్రమాల ను తిలకించి అభినందించాడు. అతిధులు ఆనందపడారు. క్యాడేట్స్ చే బతుకమ్మ, క్లాసికల్, తెలంగాణ డప్పు సప్పుడు, తెలంగాణ జానపద నృత్యాలు అందరిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డ్ చైర్మన్ ప్రొఫెసర్ వెంకయ్య, క్యాంపు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారే, ఎన్ సి సి. ఎఎన్ఓ. లు, ట్రైనింగ్ ఇన్స్ట్రక్టర్స్, వరంగల్, ఖమ్మం అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జగన్ పర్యటనలో తోపులాట

చేయివిరిగిన కానిస్టేబుల్

నెల్లూరు,జూలై31(జై భీమ్ న్యూస్):

వైకాపా అధ్యక్షుడు జగన్ నెల్లూరు పర్యటనలో తోపులాట జరిగింది. జైలులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని పరామర్శించిన తర్వాత మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటికి వెళ్తున్న సమయంలో వైకాపా కార్యకర్తలు ఆంక్షలు ఉల్లంఘించి భారీగా ప్రధాన రహదారిపైకి చేరుకున్నారు. నగరంలోకి ప్రవేశించినప్పటి నుంచే జగన్ రెచ్చగొడుతూ తన వెనుకే రావాలని కాన్వాయ్ నుంచి కార్యకర్తలకు పిలుపునివ్వడంతో వారు పరుగులు తీశారు. పోలీసులు వారిస్తున్నా జగన్ మాత్రం రండి.. రండి.. అని పిలవడంతో తోపులాట చోటు-చేసుకుంది. ప్రసన్న కుమార్‌రెడ్డి ఇంటికి చేరే రోడ్డుపై పోలీసులు పెట్టిన బారికేడ్లను కార్యకర్తలు పక్కకు నెట్టి ఒక్కసారిగా ముందుకెళ్లారు. ఈ క్రమంలో తోపులాట జరిగింది. ఈ ఘటనలో కావలి స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ మాలకొండయ్యకు గాయాలయ్యాయి. ఓ సీఐ కిందపడిపోయారు. తోపులాటలో కానిస్టేబుల్‌పై వైకాపా కార్యకర్తలు పడిపోవడంతో ఆయన చేయి విరిగింది. దీంతో మాలకొండయ్యను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# విద్యార్థులు అలర్ట్..

ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల గడువు చివరి అవకాశం!

తెలంగాణలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల గడువును మరొకసారి పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు (టీజీబీఐఈ)

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

2025-26 విద్యా సంవత్సరానికి ఈ ప్రవేశాల గడువు ఆగస్టు 20, 2025 వరకు పెంచినట్లు బోర్డు తాజాగా ప్రకటించింది. ఇంటర్ బోర్డు ప్రకారం, ఇది చివరి సారిగా ఇవ్వబోయే గడువుగా పేర్కొంది. ప్రవేశాల గడువుకు ఇది తుది అవకాశమని, ఆ తర్వాత గడువును మళ్లీ పెంచే అవకాశం లేదని బోర్డు స్పష్టం చేసింది. కాబట్టి ప్రవేశం కావాల్సిన వారు తక్షణమే అప్లై తీసుకోవాలి. అయితే, ఈ నిర్ణయం తీసుకోవడానికి ముఖ్యమైన కారణం.. అర్హత కలిగిన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కావడం నివారించడమే. కొన్ని ప్రాంతాల్లో విద్యార్థులు ఆలస్యంగా తమ ఎంపికలు ఖరారు చేస్తున్న నేపథ్యంలో వారికి అవకాశం కల్పించడమే లక్ష్యంగా బోర్డు ఈ గడువు పొడిగించింది. ఈ నిర్ణయాన్ని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, రెసిడెన్షియల్, మోడల్, ఇతర జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆగస్టు 20 లోగా ప్రవేశ ప్రక్రియను పూర్తిచేయాలని బోర్డు ఆదేశించింది. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు గుర్తింపు పొందిన జూనియర్ కళాశాలలలో మాత్రమే ప్రవేశం తీసుకోవాలని బోర్డు సూచించింది. గుర్తింపు లేని సంస్థలలో అడ్మిషన్ తీసుకుంటే భవిష్యత్తులో సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. తెలంగాణ ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్లు tgbie.cgg.gov.in%, అండ్ acadtgbie.cgg.gov.in ఈ వెబ్‌సైట్లలో గుర్తింపు పొందిన కళాశాలల జాబితా అందుబాటులో ఉంది. అభ్యర్థులు, తల్లిదండ్రులు దానిని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని పేర్కొంది.





# ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి



ఎల్.యాదగిరి దంపతులను సన్మానిస్తున్న వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్



టి.నరసింగరావు ను సన్మానిస్తున్న వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్



కమల ను సన్మానిస్తున్న వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్



సహాయ రిజిస్ట్రార్ జి.సరళాదేవి సన్మానిస్తున్న వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్

సూచించిన కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రతాప్ రెడ్డి

జై భీమ్ న్యూస్ కే యూ క్యాంపస్

ఉద్యోగ విరమణ తరువాత కుటుంబమే ప్రథమ ప్రాధాన్యత" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అధ్యక్షతన, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో గురువారం సాయంత్రం నిర్వహించిన ఉద్యోగుల ఉద్యోగ విరమణ సమావేశం లో ముఖ్య అతిదిగా పాల్గొని ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులు, బోధనా, బోధనేతర సిబ్బంది, బంధువులు, మిత్రులను ఉద్దేశించి ప్రసంగించారు, మూడు దశాబ్దాల పైన విశ్వవిద్యాలయ సేవలు అందరికి ఆదర్శం అన్నారు, వారి స్ఫూర్తి ని మిగితా ఉద్యోగులు కొనసాగించాలి అన్నారు, వారి క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్త్వం, నిబద్ధత అందరు అలవర్చుకోవాలి అన్నారు, ఉద్యోగమే ప్రథమ ప్రాధాన్యత, ఇతర విషయాలు తుది ప్రాధాన్యత అన్నారు, ఈ సందర్భంగా సహాయ రిజిస్ట్రార్ జి.సరళాదేవి, టెక్నీషియన్ %××% టి. నరసింగరావు, డ్రైవర్, లఖవాత్ యాదగిరి, బుక్ కీపర్ కమల లను శాలువా, జ్ఞాపిక, బోకే తో సన్మానించారు, బోధనా, బోధనేతర ఉద్యోగులు, ఉద్యోగ సంఘ బాధ్యులు పాల్గొన్నారు, ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీరాజ్ వల్లాల సంయోజకులు గా వ్యవహరించారు.

# భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ, నోటీసులు జారీ, వాటి పరిష్కారానికి చర్యల పై అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్వోలతో కలిసి ఆర్డీఓ, తహసీల్దార్లతో సమీక్షించిన కలెక్టర్. భూ భారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని, ఆన్లైన్ చేసిన వెంటనే దరఖాస్తుదారులకు నోటీసులు జారీ అనంతరం విచారణ చేసి వాటి పరిష్కారానికి తహసీల్దార్లు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ, నోటీసులు జారీ, వాటి పరిష్కారానికి చర్యల పై అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్వోలతో కలిసి ఆర్డీఓ, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు పూర్తి చేసిన భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ, ఇంకా ఎన్ని చేయాల్సి ఉన్నది, ఆన్లైన్ చేసిన దరఖాస్తులలో పరిష్కారం ఇప్పటి వరకు ఎన్నెన్ని పరిష్కరిస్తారని తహసీల్దార్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తహసీల్దార్ కార్యాలయాలలో అదనపు సిబ్బందిని కేటాయించడం జరిగిందని, కాబట్టి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని తహసీల్దార్లకు సూచించారు. అవసరమైన చోట్లా ఇంకా అదనపు సిబ్బందిని తహసీల్దార్ కార్యాలయాలకు కేటాయించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా గౌరవెల్లి ప్రాజెక్ట్ కు భూసేకరణ, పరిహారం చెల్లింపు గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డీఆర్ఓ వై.వి. గణేష్, పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ, తహసీల్దార్లు పాల్గొన్నారు.



# సిగాచి ప్రమాదంపై హైకోర్టులో పిల్

ప్రభుత్వానికి నోటీసులు జారీ

హైదరాబాద్,జూలై31(జై భీమ్ న్యూస్): సంగారెడ్డి సిగాచి పరిశ్రమ ప్రమాదంపై హైకోర్టులో పిల్ దాఖలైంది. సిగాచి పరిశ్రమ ప్రమాదంపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. సిగాచిపై న్యాయవాది కె.బాబూరావు పిల్ దాఖలు చేశారు. పరిశ్రమలో భద్రతా చర్యలు తీసుకోలేదని పిటిషనర్ పేర్కొన్నారు. పేలుడు ఘటనలో ఇంకా 8 మంది ఆచూకీ దొరకలేదని హైకోర్టుకు తెలియజేశారు. బాధితులకు ప్రకటించిన పరిహారం ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని, సిగాచి పరిశ్రమ యజమానిని ఇప్పటివరకు అరెస్టు చేయలేదని.. ప్రమాదంపై ఏర్పాటు- చేసిన కమిటీ- నివేదిక బయటపెట్టాలని పిటిషనర్ కోరారు. ఇదిలా ఉండగా.. ఫ్యాక్టరీలలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఇకపై అన్ని జిల్లాల్లో కెమికల్, ఫార్మా, హై-రిస్క్ పరిశ్రమలన్నింటికీ చెక్ లిస్ట్‌ను ప్రకటిస్తామన్నారు. నిబంధనలను ఉల్లంఘించే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిగాచి ఫ్యాక్టరీ ఘటనలో ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్ ఇచ్చిన సాధారణ సూచనలను పాటించి ఉంటే, కంపెనీకి రూ. 20 నుంచి రూ. 25 లక్షలకు మించి ఖర్చు అయ్యేది కాదన్నారు. ఇప్పుడు ప్రమాదం జరగడం వల్ల రూ. 50 కోట్ల పరిహారం చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ నూతన ఫైనాన్స్ ఆఫీసర్‌గా డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ మహమ్మద్ హాబీబుద్దీన్






**జై భీమ్ న్యూస్ కే. యూ క్యాంపస్**

కాకతీయ యూనివర్సిటీ నూతన ఇంచార్జ్ ఫైనాన్సు ఆఫీసర్ గా డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ మహమ్మద్ హాబీబుద్దీన్ ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారి చేసారు, డాక్టర్ హాబీబుద్దీన్ విశ్వవిద్యాలయం లో 1988 వ సంవత్సరం లో ప్రవేశించారు, 1992 లో క్లర్క్ కం టైపిస్ట్ గా, 1999 సంవత్సరం లో సీనియర్ అసిస్టెంట్ గా, 2012 లో సూపరింటెండెంట్ గా, 2016 లో సహాయ రిజిస్ట్రార్ గా, 2025 జూలై లో డిప్యూటీ రిజిస్ట్రార్ గా పదోన్నతి పొందారు, సోషియాలజీ విభాగం లో డాక్టరేట్ పొందారు, పలు విభాగాలలో, కార్యాలయాలలో వివిధ హోదాలలో పనిచేసారు, ఆగష్టు 1 వ తేదిన ప్రస్తుత రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ మహమ్మద్ హాబీబుద్దీన్ ను అబినందించారు.

## కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థికి ఢిల్లీ వర్సిటీలో సీటు




**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బిఎ చదువుకున్న ఎల్ల బోయిన నవీన్ కుమార్ కు ఢిల్లీ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ఎంఏ రాజనీతి శాస్త్రంలో సీటు పొందినట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఈ మేరకు గురువారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థిని ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు విభాగాధిపతి సంజీవ్, డాక్టర్ వీరస్వామి, డాక్టర్ విజయకుమార్ తదితరులు విద్యార్థిని అభినందించారు.

## చైనాలో భారీ వర్షాలకు కొట్టుకుపోయిన బంగారం షాపు

**నగల కోసం ప్రజలు వెతుకులాట**
**నెట్టింట వైరల్‌గా మారిన దృశ్యాలు**

**బీజింగ్,జూలై31(జై భీమ్ న్యూస్):**

చైనాలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో చాలాచోట్ల మెరుపు వరదలు సంభవించాయి. షాంగ్జీ ప్రావిన్స్‌లో వరదల కారణంగా ఓ నగల దుకాణంలో నుంచి బంగారం, వెండి ఆభరణాలు కొట్టుకుపోయాయి. దీంతో వాటిని వెతికేందుకు వీధుల్లో స్థానికులు పోటీపడ్డారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. కొందరు ఈ పని కోసం వానలో తడుస్తూ వెతకడం మొదలు పెట్టారు. షాపు ముందు నుంచి కాలువలా వెల్లిన చోటల్లా వెతుకుతూ కనిపించారు. షాంగ్జీ ప్రావిన్స్‌లోని వుచి కౌంటీ-లో జులై 25న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ప్రాంతం సముద్రతీరానికి సమీపంలో ఉంటుంది. ఇక్కడ స్థానికంగా ఉన్న లావోఫెంగ్జియాంగ్ ఆభరణాల దుకాణాన్ని ఎప్పటిలాగే ఉదయం సిబ్బంది తెరిచారు. అప్పటికే భారీ వర్షాలతో ఆ ప్రాంతమంతా జలమయమైంది. చూస్తుండగానే వరద నీరు దుకాణంలోకి చొచ్చుకొచ్చింది. వరద ఉద్ధృతి పెరగడంతో కళ్లముందే దుకాణంలోని నగలు, సేఫ్ బాక్స్ కొట్టుకుపోయాయి. కొట్టుకుపోయిన వాటిల్లో బంగారు హారాలు, గాజులు, ఉంగరాలు, చెవి దుద్దులు, వజ్రపు ఉంగరాలు, వెండి ఆభరణాలు ఉన్నట్లు- దుకాణ యజమాని తెలిపారు. సేఫ్ బాక్సులో రీసైకిల్ చేసిన బంగారంతో పాటు భారీగా నగదు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. దాదాపు 20 కిలోల బంగారం, నగదు గల్లంతైనట్లు- తెలిపారు. వీటి విలువ 10 మిలియన్ యువాన్లు అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.12కోట్ల పైనే ఉంటుందని వెల్లడించారు. బంగారం కొట్టుకుపోయిన విషయం తెలియగానే స్థానికులు పెద్దఎత్తున వీధుల్లోకి చేరి బంగారం కోసం వెతకడం ప్రారంభించారు. కొందరు స్వచ్ఛందంగా తమకు దొరికిన ఆభరణాలను వెనక్కి ఇచ్చేశారని దుకాణ యజమాని తెలిపారు. ఇప్పటివరకు కేజీ బంగారం తమ వద్దకు చేరిందన్నారు. రోజులు గడుస్తున్నా మిగతా బంగారం కోసం స్థానికులు వెతుకుతూనే ఉన్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఇలా వెతుకుతున్న వారిని చూసి మరికొందరుకూడా రంగంలోకి దిగడం విశేషం.

# కాకతీయ యూనివర్సిటీలో ఎన్‌సిసి. క్యాంపులో అన్ని విభాగాలపై శిక్షణ









**జై భీమ్ న్యూస్ కేయూ క్యాంపస్**

ఎన్.సి.సి. క్యాంప్ నందు డ్రోన్ శిక్షణ - 4వ తెలంగాణ ఎయిర్ స్క్వాడ్రాన్ ఎన్.సి.సి. వరంగల్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 24 నుండి వచ్చే నెల 2 తేదీ వరకు ఇంటర్ గ్రూప్ కాంపిటీషన్ కాకతీయ యూనివర్సిటీ మైదానంలో ఎన్.సి.సి. క్యాంపు నిర్వహించడం జరుగుతున్నది ఇందులో డిప్యూటీ డైరెక్టరేట్ ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 07 గ్రూపులకు సంబంధించి దాదాపు 200 మంది ఎన్.సి.సి. క్యాడట్స్ 9 విభాగాల్లో ట్రైనింగ్ తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఎన్.సి.సి. క్యాడట్స్ కి డ్రోన్ వినియోగం నందు శిక్షణ, రక్షణ రంగం లో వాటి ఉపయోగాలు, సాంకేతిక పరిజ్ఞానం లాంటివి తర్పిదు ఇచ్చి పోటీలు నిర్వహించి విద్యార్థులను తదుపరి క్యాంపు ల కై ఎంపిక చేయడం జరుగుతుంది. అలాగే డ్రిల్ నందు శిక్షణ ఇచ్చి ఆ విభాగం నుండి కూడా పోటీలు నిర్వహించి క్యాడట్స్ ని ఎంపిక చేయడం జరుగుతుంది, తదుపరి ఎంపిక అయ్యిన క్యాడట్స్ అల్ ఇండియా వాయుసేన లాంటి జాతీయ క్యాంపులలో పాల్గొనే అవకాశం వస్తుందని క్యాంప్ నిర్వాహకులు తెలిపారు. ఈ క్యాంపు 4 తెలంగాణ ఎయిర్ స్క్వాడ్రోన్ ఎన్.సి.సి. వరంగల్ కామాండింగ్ ఆఫిసర్ వింగ్ కమాండర్ శ్రీ ఆశిష్ భాస్కర్ ధనకే ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. శిక్షణ, పర్యవేక్షణలో భాగంగా కల్నల్ అమిత్ పాండే, వింగ్ కమాండర్ వి.కే.ఆర్య, లెఫ్టినంట్ కమాండర్ గణేష్, శిక్షకుడు సుమిత్ కిషన్ తమ విధులు నిర్వర్తిస్తున్నారు. క్యాంపు అడ్జుదేంట్ గా జే. డబ్ల్యు. ఓ. ఆర్.కే శర్మ, ఏరో మోడలింగ్ ఇన్స్ట్రక్టర్ శ్యామ్, వెపన్ ట్రైనింగ్ ఇన్స్ట్రక్టర్ సర్జెంట్ ఫణింద్ర, అలాగే, జి.సి.ఐ.శీతల్ రాణా క్యాంపు నకు సంబందించిన విధులు నిర్వహిస్తున్నారు.

## జగన్ నెల్లూరు పర్యటనలో తీవ్ర ఉద్రిక్తత

**ఆంక్షలు ఉల్లంఘించిని వైకాపాశ్రేణులు**
**లాఠీఛార్జ్ చేశారంటూ రోడ్డుపై ప్రసన్న బైఠాయింపు**

**నెల్లూరు,జూలై31(జై భీమ్ న్యూస్):**

వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. వందల మందితో తన నివాసానికి వెళ్లేందుకు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి ప్రయత్నించారు. పరిస్థితి అదుపుతప్పే అవకాశం ఉండటంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. వైసీపీ శ్రేణులను నిలువరించే ప్రయత్నం చేశారు. అయితే, పోలీసులతో వాగ్వాదానికి దిగారు ప్రసన్న కుమార్ రెడ్డి. మహిళా డీఎస్పీ సింధుపై సైతం దౌర్జన్యానికి పాల్పడ్డారు. దీంతో పోలీసులు.. లాఠీలు చుపుతూ వైసీపీ మూకలను తరిమేశారు. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రసన్నకుమార్ రెడ్డి.. ఆర్ అండ్ బీ బంగ్లా దగ్గర రోడ్డుపై బైఠాయించారు. తమ అనుచరులందరినీ రమ్మంటూ ఫోన్లలో సందేశాలు పంపించారు. భారీగా చేరుకున్న వైసీపీ శ్రేణులు.. రప్పా రప్పా అంటూ భయానకంగా నినాదాలు చేశారు. దీంతో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద గందరగోళం, ఉద్రిక్తత నెలకొంది. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ట్రాఫిక్‌కి ఆటంకం ఏర్పడింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో అలర్ట్ అయిన పోలీసులు.. పలు చోట్ల ట్రాఫిక్‌ను మళ్లించారు. మరోవైపు రోడ్డు ప్రయాణంలో జగన్ ఎక్కడంటే అక్కడే కాన్వాయ్ ఆపుతూ అభివాదాలు చేసుకుంటూ వెళ్లారు. శ్రీనివాసులరెడ్డి బొమ్మ సెంటర్ వద్ద జగన్‌ను చూసేందుకు వైసీపీ శ్రేణులు పోలీసులను నెట్టుకుంటూ వెళ్లారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొంది. కాగా, పలు కేసుల్లో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో వైఎస్ జగన్ గురువారం నాడు ములాఖత్ అయ్యారు. జైలు నుంచి మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి నివాసానికి వెళ్లారు. మహిళా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై తీవ్రస్థాయిలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో నిందితుడైన ప్రసన్నకుమార్ రెడ్డిని జగన్ పరామర్శించారు. ఇదిలాఉంటే.. జగన్ రాక సందర్భంగా భారీగా జనసమీకరణ చేశారు వైసీపీ నేతలు.



## రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా కుట్రలు

**వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయింది**
**రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు**
**మీడియాతో మంత్రి నారా లోకేశ్**

**అమరావతి,జూలై31(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు రాకుండా చేయాలని వైసీపీ కుట్రలు పన్నుతోందని రాష్ట్ర ఐటీ-, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ విమర్శించారు. రేపో మాపో ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారిపోతుందంటూ సింగపూర్ అధికారులకు మురళీకృష్ణ అనే వ్యక్తి ఈ మెయిల్ చేశారని తెలిపారు. మురళీకృష్ణకు వైసీపీ నేతలతో సత్సంబంధాలు ఉన్నాయని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులందరికీ ఈ మెయిళ్లు పెట్టారని వివరించారు. వైసీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డికి చెందిన పీఎల్‌ఆర్ సంస్థతో మురళీకృష్ణకు సంబంధమున్నట్లు- తెలిసిందన్నారు. ఇదే క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ అని ఆయన అభివర్ణించారు. గురువారం అమరావతిలో మంత్రి నారా లోకేష్ విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీశారని మండిపడ్డారు. రాజధాని అమరావతి సంయుక్త అభివృద్ధికి సింగపూర్ అంగీకారం తెలిపిందన్నారు. సింగపూర్ పర్యటనలో రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. సింగపూర్‌లో నాలుగు రోజుల్లో సీఎం చంద్రబాబు 26 మీటింగ్స్ నిర్వహించారని వివరించారు. 19 వన్ టూ వన్ మీటింగ్స్‌లో తాను సైతం పాల్గొన్నానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ఎ÷-లాంట్, డేటా సెంటర్స్ ఏర్పాటు- కానున్నాయని చెప్పారు. అత్యధిక పన్నులు చెల్లింపు సంస్థగా ఉన్న అమర్ రాజా... పక్క రాష్ట్రానికి పారిపోయేలా చేశారని వివరించారు. అంతేకాదు.. లులూ గ్రూప్‌ను సైతం ఏపీ నుంచి జగన్ తరిమేశారని చెప్పారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణే తమ లక్ష్యమని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏపీ బ్రాండ్‌ను తిరిగి సాధించేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఏపీలో పెద్ద ఎత్తున డేటా సెంటర్లు రానున్నాయని తెలిపారు. ఆ క్రమంలో రాష్ట్రంలో టాటా ఇన్నోవేషన్ హబ్స్ ఏర్పాటు- కానుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్లస్టర్లుగా విభజించి.. అభివృద్ధికి శ్రీకారం చుట్టామని తెలిపారు. యువతకు ఉద్యోగాల కల్పన కోసం నైపుణ్య శిక్షణపై దృష్టి సారించినట్లు- వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయన తర్వాత ఏపీకి బ్రాండ్ తిరిగొచ్చిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారు. వైసీపీ హయాంలో ఏకపక్షంగా సింగపూర్ ఒప్పందాలు రద్దు చేశారని ఆరోపించారు. వైసీపీ హయాంలో సింగపూర్ ప్రభుత్వంపై అవినీతి ముద్ర వేశారని గుర్తు చేశారు. విశాఖను ఐటీ- పటంలో పెట్టాలని తాము నిర్ణయించామని తెలిపారు. టీ-సీఎస్‌కు రూ.99 పైసల చొప్పున భూమి కేటాయించామని మంత్రి నారా లోకేష్ వివరించారు. వైఎస్ జగన్ నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా రాష్ట్రంలో ఎమర్జెన్సీ వాతావరణం ఉందని విమర్శించారు. దీనిపై నారా లోకేష్ తనదైన శైలిలో ప్రశ్నించారు. ఎమర్జెన్సీ వాతావరణం ఉంటే అసలు జగన్ బయటకు రాగలరా..? అంటూ ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ఇంటి గేటు-కు తాళ్లేసి కట్టలేదా..? అని గుర్తు చేశారు. భద్రతగా పోలీసులను పెడితే.. పోలీసులను మొహరించారని అంటారని.. పోని పోలీసులను పెట్టకుంటే భద్రత ఇవ్వలేదని పేర్కొంటారన్నారు. సొంత తల్లి, చెల్లి మీద ఎవ్వడైనా కేసులు పెడతారా..? అంటూ వైఎస్ జగన్ వ్యవహార శైలిని ఈ సందర్భంగా నిలదీశారు. ఆ కేసులో గెలిచానని సంబరాలు చేసుకుంటారా..? అంటూ సందేహం వ్యక్తం చేశారు. తల్లి మీద కేసు పెట్టి సంబరాలు చేసుకునే ఏ-కై-క వ్యక్తి జగన్ మోహన్ రెడ్డే అని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తల్లి, చెల్లికి అన్యాయం చేసిన వ్యక్తి అసలు నాయకుడిగా పని కోస్తాడా..? అంటూ నారా లోకేష్ అనుమానం వ్యక్తం చేశారు. మద్యం కుంభకోణం కేసులో వైఎస్ జగన్ అరెస్ట్ అవుతారా అంటూ విలేకరి అడిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ ఆసక్తికర కామెంట్ చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందంటూ ఆయన వ్యాఖ్యానించారు.

## పుస్తకం లాంటిదే మన జీవితం !

**తిరుమల,జూలై31(జై భీమ్ న్యూస్):**

కొత్త పుస్తకంలో అన్ని పుటలూ ఖాళీగానే ఉంటాయి. ప్రతి పుటా ఓ తెరిచిన పుస్తకమే. ఓ పుటలో పిచ్చి గీతలు గీసినా, లేక స్ఫూర్తినిచ్చే కథనాలు రాసినా అది ఆ పుస్తకంలో భాగం మాత్రమే. దాన్ని వదిలి మరో పుట తిప్పితే మరకలు లేని వర్తమానం స్వాగతం పలుకుతుంది. తెలిసో తెలియకో గత తప్పిదాల అనుభవం రెండో భాగాన్ని అర్థవంతంగా మలచుకోవడానికి ప్రేరణ కావాలి. దీన్ని జీవితానికి అన్వయిస్తే పుస్తకంలోని ప్రతి పుటా మన జీవితంలో ఓరోజు వంటిది. ప్రతి సూర్యోదయం మనకు ఆ రోజు సద్వినియోగమో దుర్వినియోగమో అయ్యేందుకు అవకాశం కల్పిస్తూనే ఉంటుంది. మునుపటి అనుభవంతో భవిష్యత్తుకు మార్గం చూపే వాక్యాలు వర్తమానంలోనే రాసుకోవాలి. ఇదంతా కూడా పాజిటివ్ దృక్పథం అలవర్చుకుంటేనే సాధ్యం అవుతుంది. నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరంలోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగ గ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం. నెగెటివ్ ఎనర్జీతో నిత్యం మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొందగలం.




# మనమే కొట్టినాం..రష్మిక ట్వీట్

విజయ్ దేవరకొండ నటించిన తాజా చిత్రం 'కింగ్‌డమ్' విడుదలై, అద్భుతమైన స్పందనను అందుకుంటోంది. అభిమానులూ, ఇండస్ట్రీ వాళ్లు సోషల్ మీడియాలో హర్షధ్వానాలు చేస్తున్న వేళ, ఓ ఎమోషనల్ ట్వీట్ అందరినీ ఆకట్టుకుంటోంది. తాజాగా నేషనల్ క్రాష్ రష్మిక మందన్న 'నీకూ, నిన్ను ప్రేమించే ప్రతి ఒక్కరికి ఇది ఎంత ముఖ్యమో నాకు తెలుసు విజయ్.. మనమే కొట్టినాం కింగ్‌డమ్. అని ట్వీట్ చేసింది. ఈ మాటల వెనుక ఉన్న భావం సూటిగా హృదయాలను తాకుతుంది. విజయ్ దేవరకొండ ఎంతగా కష్టపడ్డాడో, ఈ సినిమా మీద ఆయనకు ఎంత నమ్మకంతో ఉన్నారో - అన్ని ఈ టీ-÷-వట్ లో స్పష్టంగా కనపడుతున్నాయి. ముఖ్యంగా 'మనమే కొట్టినాం' అన్న మాటలో గర్వం, భావోద్వేగం రెండూ సమపాళ్లలో ఉన్నాయి. తాజాగా ఈ ట్వీట్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతుంది. ఇక కింగ్‌డమ్ చిత్రం ప్రస్తుతానికి పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తోంది. విజయ్ కొత్తగా ఎంచుకున్న కథ, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం, టె-క్నికల్ టీమ్ చూసినవాళ్లంతా సినిమా బ్లాక్ బస్టర్ అని చెబుతున్నారు. ఈ తరహా మద్దతు, ప్రేమ విజయ్ దేవరకొండకు మరో స్థాయిలో నిలిచేలా చేస్తోంది.




# వార్-2 నుంచి ఊపిరి ఊయలగా సాంగ్ విడుదల

బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, అలాగే మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ల కలయికలో.. దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన, భారీ పాన్ ఇండియా యాక్షన్ చిత్రమే 'వార్ 2'. ఒక క్రేజీ మల్టీస్టారర్‌గా వస్తున్న ఈ మూవి కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కి ఫైనల్ గా మ్యూజికల్ ట్రీ-ట్ వచ్చేసింది. వార్ 2 నుంచి 'ఊపిరి ఊయలగా' అనే లవ్ సాంగ్ విడుదలైంది. ప్రస్తుతం ఈ సాంగ్ అభిమానుల్లో, యూత్‌లో మంచి క్రేజ్ సంపాదిస్తోంది. హృతిక్ రోషన్ - కియారా అద్వానీ కెమిస్ట్రీక్రి ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాఫ్ట్‌గా, ఎమోషన్‌తో నిండిన ఈ ప్రేమ గీతం ఓ ఊహించని టోన్‌ని పరిచయం చేస్తోంది. ఈ పాటకు తెలుగు లిరిక్స్‌ని రాసిన చంద్రబోస్ భావోద్వేగాన్ని అద్భుతంగా పలికించారు. శశ్వత్ సింగ్, నిఖితా గాంధీ వినిపించిన గాత్రం పాటకు మరింత ప్లస్ అయ్యింది. ఇక హృతిక్ ÷-టస్టైలిష్ లుక్, కియారా స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ వీడియో సాంగ్ విజువల్స్, ముఖ్యంగా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ కూడా అదిరిపోయింది. ఈ పాట విడుదలతో ÷ఔఆ 2 మూవీపై ఉన్న బజ్ మళ్లీ పీక్స్‌కి చేరింది.

# కింగడమ్ మూవీని చూసి మెచ్చుకున్న హిమాన్షు

### లవ్ ఎమోజీతో ఐలవ్‌యూ అంటూ విజయ్ రిప్లై

స్టార్ కథానాయకుడు విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ చిత్రంను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొడుకు హిమాన్షు రావు వీక్షించాడు. ఈ సినిమాపై ప్రశంసలు కురిపించాడు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో నా స్నేహితులతో కలిసి 'కింగ్‌డమ్' సినిమా చూశాను. ఒక థియేటర్‌లో ఇంత మంచి అనుభూతి పొందడం నాకు ఇదే మొదటిసారి!. స్క్రీన్ కూడా చాలా పెద్దగా ఉండడంతో, ప్రేక్షకులంతా సినిమాను బాగా ఎంజాయ్ చేస్తూ అరుస్తున్నారు. థియేటర్ వాతావరణం మొత్తం గూస్‌బంప్స్ తెప్పించేలా ఉండడమే కాకుండా. చాలా ఎనర్జీ కనిపించింది. అలాగే ఈ సినిమాలో విజయ్ దేవరకొండ నటన అద్భుతంగా ఉంది. సినిమా అయితే నాకు చాలా నచ్చిందంటూ హిమాన్షు రాసుకొచ్చాడు. అయితే ఈ పోస్ట్‌పై విజయ్ స్పందిస్తూ.. హిమాన్షు లవ్ యూ అంటూ లవ్ ఎమోజీలను పెట్టాడు. కాగా ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.



# విజయ్ సేతుపతిపై మహిళ ఫిర్యాదు

### నేనేంటో నా కుటుంబానికి తెలుసన్న సేతుపతి

ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీక్రి వచ్చి స్టార్‌గా ఎదిగారు నటుడు విజయ్ సేతుపతి. ఆయనపై ఓ మహిళ ఇటీవల సంచలన ఆరోపణలు చేసింది. కోలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ బాగా ఉందని ఆమె సోషల్‌మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. దీంతో ఈ అంశం తీవ్ర చర్చకు దారితీసింది. తాజాగా తనపై వచ్చిన ఆరోపణలపై విజయ్ సేతుపతి స్పందించారు. తన కుటుంబం ఎంతో బాధ పడిందన్నారు. ఆమెపై తన టీమ్ సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేసిందన్నారు. నన్ను ఎన్నోఏళ్లుగా చూస్తున్నవారంతా ఆమె ఆరోపణలు చూసి నవ్వుకున్నారు. నేనేంటో నాకు తెలుసు. ఈ రకమైన తప్పుడు ఆరోపణలు నన్ను బాధించలేవు. కానీ, నా కుటుంబం, సన్నిహితులు ఎంతో కలత చెందారు. 'వీటిని పట్టించుకోకండి. ఆమె ఫేమస్ కావడం కోసం కావాలని ఇలా చేస్తోంది. కొన్ని నిమిషాలపాటు- హైలైట్ అవుతుంది. పాపం ఎంజాయ్ చేయనీయండి' అని వారితో చెప్పాను. మేము ఆమెపై సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశాం. ఏడు సంవత్సరాలుగా నేను ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. ఇప్పటివరకూ దేనికీ భయపడలేదు. ఇలాంటివి ఎప్పటికీ నన్ను బాధించవు అని విజయ్ సేతుపతి వివరించారు. కోలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ బాగా ఉందని.. దీనివల్ల తన స్నేహితురాలు ఎంతో ఇబ్బందిపడిందని రమ్య అనే ఓ మహిళ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. విజయ్ సేతుపతి కూడా ఆమెను ఇబ్బందిపెట్టారని తెలిపింది. తన స్నేహితురాలు మానసికంగా కుంగుబాటుకు గురైందని పోస్ట్‌లో రాసుకొచ్చింది. అయితే ఆమె తన పోస్ట్‌ను కొన్ని గంటల్లో డిలీట్ చేసింది. దీంతో విజయ్ అభిమానులు ఆమెపై విరుచుకుపడ్డారు. విమర్శలు నిజమైతే పోస్ట్ ఎందుకు డిలీట్ చేశారని ప్రశ్నించారు. దీంతో ఆ మహిళ మరో పోస్ట్ పెట్టి వివరణ ఇచ్చింది. కోపంలో ఇలా చేశానని.. అది వైరల్ అవుతుందని ఊహించలేదని తెలిపింది. తన స్నేహితురాలి గోప్యత కోసం పోస్ట్ డిలీట్ చేసినట్లు- చెప్పింది.

